
చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**నేడు విశాఖకు సీఎం**
- ఫుడ్ మానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు హాజరు
- 30న కుప్పం పర్యటన.. హంద్రీ-నీవాకు జలహారతి

3

**నేడు విశాఖలో మంత్రి లోకేష్ పర్యటన**

# ఫాస్ట్ ట్రాక్‌లో పారిశ్రామిక ప్రాజెక్టులు



- గ్రౌండింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఏరో స్పేస్, ఐటీ, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ రంగాల్లో పెట్టుబడులు
- రూ.53,922 కోట్లమేర పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు
- నవంబర్ 15లోగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు
- బిజినెస్ సెంటర్ల తరహాలో పారిశ్రామిక పార్కులతో ఎకో సిస్టం
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

- వివరాలు 2లో...

## కుప్పం.. ఇక గ్లోబల్ బ్రాండ్!

- హిండాల్కో అత్యాధునిక ప్లాంట్
- ఐ ఫోన్ విడిభాగాల తయారీ
- రూ. 586 కోట్ల పెట్టుబడి
- సీఎం చంద్రబాబు దక్షతకు నిదర్శనం




6

# విశాఖలో గూగుల్




## ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్

- పట్టుదలతో సాధించిన మంత్రి లోకేష్
- 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- అధికారిక ప్రకటన విడుదల
- రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్
- డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా కీలక ముందడుగు
- అంతర్జాతీయ ఐటీ రంగంలో విశాఖకు కీలక గుర్తింపు
- మంత్రి లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా విశాఖ డేటా సిటీ

5

# ఉల్లి రైతుకు మేలు!ం



- క్వింటాకు రూ.1200 చెల్లించి ప్రభుత్వం కొనుగోలు
- ఉల్లి రైతుకు నష్టం.. వినియోగదారుడికి కష్టం రాకూడదు
- కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించండి
- ఉల్లి రైతుల ఇబ్బందులపై సీఎం చంద్రబాబు సమీక్ష

3



# ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు

- త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో సీఎం చంద్రబాబు

3

## దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పింఛన్ పెంచని జగన్ రూ.3వేల పింఛన్ రూ.6 వేలకు పెంచిన చంద్రన్న

- 2024 ఎన్నికల్లో జగన్ అబద్ధపు ప్రచారాలకు 46మంది వృద్ధుల బలి
- అర్హత ఉన్న ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ రద్దుకాదని హామీ ఇచ్చిన చంద్రన్న
- జగన్ పాలనలోనే 6 లక్షల పింఛన్లు తొలగించారు
- అర్హత లేనివారికి పింఛన్ ఇచ్చి అర్హులైన దివ్యాంగుల నోరుకొట్టిన జగన్ ముఠా
- పింఛన్లకు జగన్ రూ.84వేల కోట్లు ఇవ్వగా.. చంద్రన్న రెట్టింపుచేసి రూ.1,70,000 కోట్లు ఇస్తున్నారు
- వైసీపీ అబద్దపు ప్రచారాన్ని దివ్యాంగులు తిప్పికొట్టాలి
- అర్హులైన దివ్యాంగులందరూ పింఛన్లు పొందాలి

4

## హోంగార్డుల స్వరాష్ట్రాల బదిలీ సమస్యను పరిష్కరించండి

- యూరియాతోపాటు ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచండి
- సీఎంకు వినతి పత్రం ఇచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



3

# ఫాస్ట్ ట్రాక్‌లో పారిశ్రామిక ప్రాజెక్టులు

- గ్రౌండింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి
- ఏరో స్పేస్, ఐటీ, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ రంగాల్లో పెట్టుబడులు
- రూ.53,922 కోట్లమేర పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలు
- నవంబర్ 15లోగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు
- బిజినెస్ సెంటర్ల తరహాలో పారిశ్రామిక పార్కులతో ఎకో సిస్టం
- అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్ ట్రాక్‌లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులిస్తున్నామని... అదే వేగంతో ప్రాజెక్టుల గ్రౌండింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. సచివాలయంలో గురువారం సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. రూ.53922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు సీఎం ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇకనుంచి ప్రతీ నెలా సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ప్రాజెక్టుల స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులూ పరిశీలించాలన్నారు. ఇప్పటివరకూ అనుమతులిచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యమవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని.. అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహింద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని.. దీనికి అనుగుణంగా అధికారులూ స్పందించాలని సీఎం స్పష్టం చేశారు.

## ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక

వ్యవసాయాధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని.. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామన్నారు. పొరుగున తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవని సీఎం చంద్రబాబు అన్నారు.

## బిజినెస్ సెంటర్ల తరహాలో ఎంఎస్ఎంఈ పార్కులతో ఎకో సిస్టం

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో వినా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి.. ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూ యజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు.

ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను అనుసంధానించటంతోపాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీఐహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలోని ఆటోనగర్‌లలో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలకు తదుపరి అనుమతులు రాకపోవటంపై సమీక్షించిన సీఎం.. దీనికి తగిన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఏపీకి పరిశ్రమలు రావటం ముఖ్యమన్న సీఎం.. ఇంధన ఉత్పత్తి, ఐటీ, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, మైనింగ్ ఆధారిత వాల్యూ చైన్ పరిశ్రమల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు. అలాగే ఐటీ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, కో-వర్కింగ్ స్పేస్‌లను ఏర్పాటు చేయాలన్నారు. మరోవైపు గత పాలకులు తిరుపతి వేంకటేశ్వరస్వామి ఏడుకొండల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తించారని.. కొండను ఆనుకుని హోటల్ నిర్మాణానికి స్థలం కేటాయించిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయంగా స్థలం చూపామన్నారు. దీనిపై కొందరు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## 10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు

1. చిత్తూరు జిల్లాలో మదర్ డెయిరీ లిమిటెడ్. రూ.427 కోట్లు పెట్టుబడులు. 180మందికి ఉద్యోగావకాశాలు
2. చిత్తూరు జిల్లాలో ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్. రూ.786 కోట్ల పెట్టుబడులు. 1000 మందికి ఉద్యోగావకాశాలు
3. చిత్తూరు జిల్లాలో అపోలో టైర్స్. రూ.1110 కోట్ల పెట్టుబుడులు. 500మందికి ఉద్యోగావకాశాలు.
4. తిరుపతిలో స్కై రూట్ ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్. రూ.400 కోట్ల పెట్టుబుడులు. 300మందికి ఉద్యోగావకాశాలు
5. మడకశిరలో హెచ్ఎఫ్‌సీఎల్. రూ.1197 కోట్ల పెట్టుబడులు. 870 మందికి ఉద్యోగావకాశాలు
6. అనకాపల్లిలో వరాహ్ ఆక్వా ఫార్మ్స్. రూ.32 కోట్ల పెట్టుబడులు. 3,500 మందికి ఉద్యోగావకాశాలు.
7. విశాఖపట్నంలో జె కుమార్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్. రూ.237 కోట్ల పెట్టుబడులు. 5000 మందికి ఉద్యోగావకాశాలు.
8. చిత్తూరులో అలీప్ సంస్థ. రూ.45 కోట్ల పెట్టుబడులు. 2,500 మందికి ఉద్యోగావకాశాలు.
9. నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్. రూ.870 కోట్ల పెట్టుబడులు. 25,000 మందికి ఉద్యోగావకాశాలు.
10. కృష్ణపట్నం ధీరూభాయ్ అంబానీ గ్రీన్ టెక్ పార్క్. రూ.1843 కోట్ల పెట్టుబడులు. 19వేల ఉద్యోగావకాశాలు.
11. భోగాపురం ఎన్ కామ్ వైజాగ్ హొటల్. రూ.178 కోట్ల పెట్టుబడులు. 250 మందికి ఉద్యోగావకాశాలు.
12. అమరావతిలో మంజీరా హాస్పిటాలిటీ. రూ.276 కోట్ల పెట్టుబడులు. 225 మందికి ఉద్యోగావకాశాలు.
13. మంత్రాలయంలో శ్రీ వెంకటేశ్వర లాడ్జి. రూ.96 కోట్ల పెట్టుబడులు. 300 మందికి ఉద్యోగావకాశాలు.
14. నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ). రూ.1500 కోట్ల పెట్టుబడులు. 950 మందికి ఉద్యోగావకాశాలు.
15. సత్యసాయి జిల్లా రామగిరి, ముత్తవకుంట్లలో సోలార్ ఎనర్జీ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా. రూ.800 కోట్ల పెట్టుబడుల. 200 మందికి ఉద్యోగావకాశాలు.
16. అనంతపురంలో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా. రూ.2000 కోట్లు పెట్టుబడులు. 320మందికి ఉద్యోగావకాశాలు.
17. కర్నూలులో సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా. రూ.2,400 కోట్ల పెట్టుబడులు. 380మందికి ఉద్యోగావకాశాలు.
18. కడపలో హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ ప్రైవేట్ లిమిటెడ్. రూ.1,200 కోట్ల పెట్టుబడులు. 400 మందికి ఉద్యోగావకాశాలు.
19. శ్రీ సత్యసాయి జిల్లాలో రెఫెక్స్ సోలార్ ఎస్పీవీ ఫైవ్ లిమిటెడ్. రూ.480 కోట్ల పెట్టుబడులు. 345 మందికి ఉద్యోగావకాశాలు.
20. అనంతపురంలో బ్రైట్ ఫ్యూచర్ పవర్ లిమిటెడ్. రూ.3,286 కోట్ల పెట్టుబడులు. 440మందికి ఉద్యోగావకాశాలు.
21. పాడేరులో నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్. రూ.15,455 కోట్ల పెట్టుబడులు. 8,400 మందికి ఉద్యోగావకాశాలు.
22. కడపలో చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్. రూ.15,050 కోట్ల పెట్టుబడులు. 8,400మందికి ఉద్యోగావకాశాలు.
23. నాయుడుపేటలో సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ. రూ.1595 కోట్ల పెట్టుబడులు. 2,170మందికి ఉద్యోగావకాశాలు.
24. కుప్పంలో హిందాల్ కో ఇండస్ట్రీస్ లిమిటెడ్. రూ.586 కోట్ల పెట్టుబడులు. 613మందికి ఉద్యోగావకాశాలు.
25. అనకాపల్లిలో బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్. రూ.485 కోట్ల పెట్టుబడులు. 500 మందికి ఉద్యోగావకాశాలు.
26. నెల్లూరు జిల్లా అదాని విల్మర్ లిమిటెడ్. రూ.578 కోట్ల పెట్టుబడి. 285మందికి ఉద్యోగావకాశాలు.
27. చిత్తూరులో టైరోమెర్ టెక్నాలజీ లిమిటెడ్. రూ.85 కోట్లు పెట్టుబడులు. 120మందికి ఉద్యోగావకాశాలు.
28. కడప జిల్లాలో ర్యామ్ శీ బయో ప్రైవేట్ లిమిటెడ్. రూ.356 కోట్ల పెట్టుబడులు. 600 మందికి ఉద్యోగావకాశాలు.
29. కోనసీమ శ్రీ సర్వారాయా షుగర్స్ లిమిటెడ్. రూ.161 కోట్ల పెట్టుబడులు. 189మందికి ఉద్యోగావకాశాలు.
30. కాకినాడ పట్టాభి ఆగ్రోఫుడ్స్. రూ.408 కోట్ల పెట్టుబడులు. 500 మందికి ఉద్యోగావకాశాలు.

# ఉల్లి రైతుకు మేలు!

- క్వింటాకు రూ.1200 చెల్లించి ప్రభుత్వం కొనుగోలు
- ఉల్లి రైతుకు నష్టం.. వినియోగదారుడికి కష్టం రాకూడదు
- కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించండి
- ఉల్లి రైతుల ఇబ్బందులపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతులనుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారంనుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతులనుంచి ఉల్లి కొనుగోలుపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏమేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయవిక్రయాల అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బతిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోలు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్ల అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్‌హౌసింగ్ సదుపాయం కల్పించాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతమున్న రైతుబజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ "రైతు బజార్లను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్‌లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి" అని సీఎం అన్నారు.

# ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ కార్డు



- త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీం సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని ప్రతీ కుటుంబంయొక్క సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టపర్చాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృప్తిస్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించాలి. ప్రతి కుటుంబానికీ ఒక ఫ్యామిలీ స్కోర్ కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీనికోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతేకాకుండా... కుటుంబంలో ఎంతమంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి" అని సీఎం సూచించారు.

### సమాచార అనుసంధానమే కీలకం

"క్షేత్రస్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వంవద్ద పూర్తిస్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించ గలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్రస్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వంవద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ-ఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ది అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడిన వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి.అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను" అని చంద్రబాబు వెల్లడించారు.

### ఉమ్మడి కుటుంబాలే ఆస్తి

"ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వస్తాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృతిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయేపరిస్థితి కొన్నిచోట్ల కనిపిస్తోంది. అలా జరగడం బాధాకరం. ప్రతికుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది.పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి. ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు...కుటుంబాలు విడిపోకుండా చూస్తాం"అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేడు విశాఖకు సీఎం

- ఫుడ్ మానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌కు హాజరు
- 30న కుప్పం పర్యటన.. హంద్రీ-నీవాకు జలహారతి

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఉండవల్లినుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.20గంటలకు విశాఖకు చేరుకుంటారు. తొలుత నోవాటెల్‌లో జరగనున్న ఫుడ్ మానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో ఉదయం 11.45నుంచి 12.45గంటల వరకు పాల్గొంటారు. అనంతరం రోడ్డుమార్గంలో రుషికొండలోని రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకుని అక్కడజరిగే గ్రిఫిన్ ఫౌండర్ నెట్‌వర్క్ సమావేశానికి హాజరవుతారు. సాయంత్రం 4.20 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకుని బెంగళూరుకు చేరుకుంటారు. అక్కడినుంచి హెలికాప్టర్ ద్వారా చిత్తూరుజిల్లాలోని కుప్పంకు చేరుకుంటారు.మరుసటి రోజు శనివారం ఉదయం 10.30కు కుప్పం మండలం పరమసముద్రం గ్రామ సమీపంలోని హంద్రీ-నీవా కాల్వకు చేరుకుంటారు.కుప్పం ప్రాంతానికి కృష్ణమ్మ జలాలు చేరుకున్న నేపథ్యంలో.. హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వవద్ద జలహారతి ఇస్తారు. అనంతరం పెట్టుబడిదారులతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు పారిశ్రామికవేత్తలు, ఇతర ప్రముఖులతో సమావేశమవుతారు. అక్కడినుంచి హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు చేరుకుని.. అక్కడినుంచి విమానంలో సాయంత్రం 5.25కు బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. హైదరాబాద్‌లోని నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకుంటారు.

## హోంగార్డుల స్వరాష్ట్రాల బదిలీ సమస్యను పరిష్కరించండి

- యూరియాతోపాటు ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచండి
- సీఎంకు వినతి పత్రం ఇచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గురువారం సచివాలయంలో కలిశారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఉమ్మడి రాష్ట్రంలో హోంగార్డులుగా నియామకం పొందిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణలోఏపీ స్థానికత, ఏపీలో తెలంగాణ స్థానికత కలిగిన హోంగార్డులు పనిచేస్తున్నారని సీఎంకు వివరించారు. వీరు ఇంకా వారివారి స్వరాష్ట్రాలకు బదిలీ కాకపోవడంతో చాలా అవకాశాలు కోల్పోతున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. కానిస్టేబుల్స్ సెలెక్షన్స్ విషయంలో వీరికి రెండు రాష్ట్రాల్లోనూ సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. వీరిని వారి స్వరాష్ట్రాలకు బదిలీ చేయించేలా చొరవ తీసుకోవాలని సీఎంను కోరారు. ఇక రాష్ట్రంలో యూరియాతోపాటు.. రైతులకు అవసరమైన ఎరువులనూ అందుబాటులోకి తీసుకురావాలని సీఎంకు వినతి పత్రం సమర్పించారు. సీఎంను కలిసిన వారిలో ఆ పార్టీ నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.

## విశాఖ విమానాశ్రయంలో

# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ భరత్, హెూంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మేయర్ పీలా శ్రీనివాస్ విమానాశ్రయంలో మంత్రి లోకేష్ ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయంలో ప్రజలు, కార్యకర్తలను కలిసి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించారు.






















# నేడు విశాఖలో మంత్రి లోకేష్ పర్యటన

విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఉదయం నుంచి రాత్రి వరకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు వైజాగ్ కన్వెన్షన్ లో జరిగే అర్థసమృద్ధి 2025- ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్‌లో పాల్గొంటారు. 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభిస్తారు.

12.30 - 1.30 వరకు రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో ఏఐ ల్యాబ్స్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. 3 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విశాఖ నోవాటెల్ హెూటల్ లో ఎయిరోస్పేస్ మానుఫ్యాక్చరింగ్ పై సీఐఐ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. అనంతరం 5.30 గంటలకు ఆంధ్రయూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటారు. 6 గంటల నుంచి రాత్రి 7.30 వరకు విశాఖ రాడిసన్ బ్లూ



రిసార్ట్‌లో భారత మహిళా క్రికెట్ జట్టుతో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు.

## దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పింఛన్ పెంచని జగన్

# రూ.3వేల పింఛన్ రూ.6 వేలకు పెంచిన చంద్రన్న

- 2024 ఎన్నికల్లో జగన్ అబద్ధపు ప్రచారాలకు 46మంది వృద్ధుల బలి
- అర్హత ఉన్న ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ రద్దుకాదని హామీ ఇచ్చిన చంద్రన్న
- జగన్ పాలనలోనే 6 లక్షల పింఛన్లు తొలగించారు
- అర్హత లేనివారికి పింఛన్ ఇచ్చి అర్హులైన దివ్యాంగుల నోరుకొట్టిన జగన్ ముఠా
- పింఛన్లకు జగన్ రూ.84వేల కోట్లు ఇవ్వగా.. చంద్రన్న రెట్టింపుచేసి రూ.1,70,000 కోట్లు ఇస్తున్నారు
- వైసీపీ అబద్ధపు ప్రచారాన్ని దివ్యాంగులు తిప్పికొట్టాలి
- అర్హులైన దివ్యాంగులందరూ పింఛన్లు పొందాలి

2024 ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీ వాలంటీర్ల ద్వారా కాకుండా ప్రభుత్వ సిబ్బంది ద్వారా పంపిణీ చేయించాలని ఎన్నికల కమిషన్ అపద్ధర్మ జగన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ సిబ్బందితో ఒక్క రోజులోనే జగన్ పింఛన్ పంపిణీ చేయించి ఉండవచ్చు. వాలంటీర్లు లేకుంటే పింఛన్లు రావని అబద్ధపు ప్రచారం చేశారు. వృద్ధుల్ని ఎండల్లో అటు ఇటు తిప్పారు.

చంద్రబాబుపై నిందమోపి ఎన్నికల లబ్ధిపొందడానికి వృద్ధ పింఛన్‌దారుల్ని ఎండల్లో కష్టపెట్టి 46మంది ప్రాణాలు పోయే విధంగా జగన్ కుట్ర చేశారు. అలాగే నేడు తన విషపూరిత మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు దివ్యాంగుల పింఛన్లు రద్దు చేస్తున్నారని జగన్ అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. అనర్హులైన వైసీపీ రౌడీలకు దివ్యాంగ పింఛన్లు ఇచ్చి జగన్ పాలనలో నిజమైన అర్హులు నోరుకొట్టారు. చంద్రన్న పాలనలో అర్హతవున్న ఏ ఒక్క దివ్యాంగుని పింఛన్ రద్దుకాదని మంత్రివర్యులు లోకేష్ ప్రకటించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు..

### దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచని జగన్:

| | దివ్యాంగులు | కిడ్నీ/ తలసేమియా తదితరులు | పూర్తి వైకల్యం |
|---|---|---|---|
| 2014-19 చంద్రన్న పాలనలో | రూ.500నుంచి రూ.3000లకు పెంచారు. | రూ.5000 | రూ.5000 |
| 2019-2024 జగన్ పాలనలో | ఒక రూపాయి కూడా పెంచలేదు | 0 | 0 |
| 2024 చంద్రన్న పాలనలో | రూ.3000 నుంచి రూ.6000లకు పెంచారు. | రూ.5000నుంచి రూ.10 వేలకు పెంచారు. | రూ.5000 నుంచి రూ.10 వేలకు పెంచారు. |

### పింఛన్లు మొదట ప్రవేశపెట్టింది తెలుగుదేశమే:

| | కాంగ్రెస్/ జగన్ పాలనలో | టీడీపీ పాలనలో |
|---|---|---|
| 1983కు ముందు | పింఛన్లు లేవు | ------ |
| 1984 | ------ | రూ.30లతో ఎన్టీఆర్ ప్రారంభించారు. |
| 1989-94 | కాంగ్రెస్ పాలనలో పింఛన్ పెంచలేదు | ------ |
| 1994-2004 | ------ | రూ.45లు పెంచి రూ.75 చేసిన చంద్రన్న |
| 2004-14 | రూ.125 పెంచిన కాంగ్రెస్ | ------ |
| 2014-19 | ------ | రూ.1800 పెంచిన చంద్రన్న |
| 2019-24 | రూ.250 చొప్పున నాలుగు విడతల్లో రూ.1000లు మాత్రమే పెంచిన జగన్. -వాయిదాల్లో పెంచడం వల్ల ఒక్కొక్క పింఛన్‌దారు రూ.28 వేలు నష్టపోయారు. | ------ |
| 2024 జూలై నుంచి | ------ | రూ.1000 ఒకేదఫాలో పెంచిన చంద్రన్న -ప్రారంభంలో బకాయిలతో కలిపి రూ.7వేలు ఇచ్చారు. |
| మొత్తం | రూ.1,125 | రూ.2,875 |
| | రూ.4000 | |

- జగన్ 5 ఏళ్ల పాలనలో పింఛన్లకు రూ.84 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.
- చంద్రన్న పాలనలో ఐదేళ్లలో రూ.1,70,000 కోట్లు అంటే రెట్టింపు పింఛన్లకు ఇస్తున్నారు.
- అబద్ధపు ప్రచారాలతో పింఛన్‌దార్ల ప్రాణాలు తీస్తున్న జగన్ ముఠాను ఆ దేవుడు కూడా క్షమించడుగాక క్షమించడు
- కూటమి ప్రభుత్వానికి అండగా నిలుద్దాం.. అర్హులందరూ పింఛన్లు పొందుదాం.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# విశాఖలో గూగుల్

## ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్




- పట్టుదలతో సాధించిన మంత్రి లోకేష్
- 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి
- అధికారిక ప్రకటన విడుదల
- రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ ఛేంజర్
- డిజిటల్ ఆంధ్రప్రదేశ్ దిశగా కీలక ముందడుగు
- అంతర్జాతీయ ఐటీ రంగంలో విశాఖకు కీలక గుర్తింపు
- మంత్రి లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా విశాఖ డేటా సిటీ

అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సాధించారు. ఆయన కృషి ఫలించింది. గత ఏడాది అక్టోబర్‌లో అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ ఉన్నత స్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చలు ఫలించాయి. ఆసియాలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు కానుంది. 50వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి. ఇది రాష్ట్రం గర్వించదగిన విషయం. దీనిపై గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. విశాఖలో 6 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటును ధ్రువీకరిస్తూ ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. దీనిని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ కూడా అధికారికంగా నిర్ధారించింది. ఒక గిగావాట్ సామర్థ్యంతో ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో నిర్మాణం కానుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగంతో గేమ్ ఛేంజర్‌గా నిలవనుంది. మూడు సముద్రపు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ద్వారా విశాఖలో ఈ కేంద్రం ఏర్పాటు కానుంది. ముంబయికి రెండు రెట్ల సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ తరహాలో విశాఖలోని మధురవాడ దగ్గర 500 ఎకరాల్లో డేటా సిటీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హౌసింగ్ డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) హబ్ ఏర్పాటుకు అందులో చోటు కల్పించనుంది. డీప్ టెక్నాలజీ, బిగ్ డేటా, ఏఐ రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా విస్తృత అవకాశాలున్నాయని భావిస్తున్న ప్రభుత్వం.. వాటిని అందిపుచ్చుకోవడానికి ఈ డేటా సిటీపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖలో ఐటీ రంగం అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకుంది. ఐటీ మంత్రి లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా 'డేటా సిటీ' రూపుదిద్దుకోనుంది. విశాఖకు వచ్చే ఐటీ ఆధారిత కంపెనీలకు డేటా సిటీని కేంద్రంగా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన.

### ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్

ఆంధ్రప్రదేశ్‌కు ఇది ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా చెప్పవచ్చు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఐటీ రంగంలో కొత్త మైలురాయిగా నిలవనుంది. అత్యాధునిక సాంకేతికతతో నిర్మించబడుతున్న విశాఖపట్నం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును "డిజిటల్ ఆంధ్రప్రదేశ్" దిశగా ఒక కీలక ముందడుగుగా చెప్పవచ్చు.

24 గంటల విద్యుత్ సరఫరా, అత్యాధునిక కూలింగ్ సిస్టమ్‌లు, సైబర్ సెక్యూరిటీ రక్షణలు ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకతలు. క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలకు ఇది కేంద్ర బిందువుగా నిలవనుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అమలు అయితే, లక్షలాది ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు వస్తాయి. టెక్నాలజీ, ఇంజనీరింగ్, మెయింటెనెన్స్ రంగాల్లో విస్తృత అవకాశాలు లభించనున్నాయి. అంతేకాకుండా బహుళజాతి టెక్ దిగ్గజాలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ప్రాజెక్ట్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమి కేటాయింపు, విద్యుత్-నీటి సౌకర్యాలు, హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా వేగంగా లభిస్తున్నాయి. నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే విశాఖపట్నం అంతర్జాతీయ ఐటీ మ్యాప్‌లో ప్రముఖ స్థానం సంపాదించనుంది. టెక్నాలజీ రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదగడమే కాకుండా, "డిజిటల్ సిటీ"గా గుర్తింపు పొందనుంది. ఆంధ్రప్రదేశ్ తీర నగరం అయిన విశాఖపట్నం త్వరలో ఆసియాలోనే అతి పెద్ద డేటా సెంటర్ రాబోతున్నట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు ఇప్పటికే పతాక శీర్షికల్లో ప్రధానంగా పేర్కొన్నాయి. అంతర్జాతీయంగా కూడా అతి పెద్ద పెట్టుబడితో రానున్న ఈ ప్రముఖ కేంద్రం పలు టెక్ దిగ్గజాలను ఆకట్టుకుంటున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలో టెక్ దిగ్గజాలు, గ్రీన్ ఎనర్జీ హబ్‌లు, పారిశ్రామిక కారిడార్లు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లు రావడం వెనుక సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నిరంతర శ్రమ ఉందనేది నిర్వివాదాంశం.

### ఆర్థిక వ్యవస్థకు భారీ ప్రయోజనం

6 బిలియన్ డాలర్ల పెట్టుబడి వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారీ ప్రయోజనం కలుగుతుంది. ఇతర అంతర్జాతీయ టెక్ కంపెనీలు కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు కచ్చితంగా ఆసక్తి చూపిస్తాయి. టెక్నాలజీ, ఇంజనీరింగ్, డేటా మేనేజ్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, మెయింటెనెన్స్ రంగాల్లో వేలకొద్దీ ప్రత్యక్ష ఉద్యోగాలు, రవాణా, హోటల్స్, సప్లయి చైన్, చిన్న వ్యాపారాలు వంటి పరోక్ష ఉద్యోగాలు లక్షల్లో సృష్టించబడతాయి. స్థానిక పరిశ్రమల అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుంది. గ్రీన్ ఎనర్జీ, హై-స్పీడ్ ఇంటర్నెట్, కన్‌స్ట్రక్షన్, సప్లయి వంటి రంగాలకు విస్తృత అవకాశాలు లభిస్తాయి. స్థానిక యువతకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణా అవకాశాలు లభిస్తాయి. విశాఖ "టెక్ ఎడ్యుకేషన్ హబ్"గా గుర్తింపు పొందే అవకాశం వస్తుంది.

### పర్యావరణ అనుకూల ప్రాజెక్ట్

ఈ ప్రాజెక్టు పర్యావరణ అనుకూలమైనది. మొత్తం 6 బిలియన్ డాలర్ల పెట్టుబడిలో, 2 బిలియన్ డాలర్లను ప్రత్యేకంగా రెన్యువబుల్ ఎనర్జీ (సౌర, పవనశక్తి) అభివృద్ధికి కేటాయించారు. దీని ద్వారా డేటా సెంటర్ కు అవసరమైన విద్యుత్ ను ఎక్కువ భాగం కాలుష్యరహిత శక్తితో ఉత్పత్తి చేస్తారు. గూగుల్ ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలను 2030 నాటికి నికర-సున్నా ఉద్గారాలకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పెట్టుబడి ఆ లక్ష్యంలో ఒక భాగం.

### నగర అభివృద్ధి వేగవంతం

ఈ ప్రాజెక్టు విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం ఇస్తుంది. ఆధునిక మౌలిక వసతుల కల్పనతో విశాఖ నగర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, హై-స్పీడ్ ఇంటర్నెట్ కారణంగా నగరం అభివృద్ధితో దూసుకెళు తుంది. క్లౌడ్ సేవలు మెరుగుపడటంతో స్టార్టప్‌లు, ఫిన్‌టెక్ కంపెనీలు, ఇతర సంస్థలు తమ వ్యాపారాలను మరింత సమర్థవంతంగా ఇక్కడికే వచ్చి నిర్వహించుకోగలుగుతాయి. అంతే కాకుండా విశాఖ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయికి చేరుతుంది. అంతర్జాతీయ ఐటి మ్యాప్‌లో స్థానం దక్కుతుంది. రాష్ట్రం "డిజిటల్ ఆంధ్రప్రదేశ్"గా పేరు తెచ్చుకుంటుంది.

అదే సమయంలో విద్య, పరిశోధనకు మరింత ప్రోత్సాహం దక్కుతుంది. విశాఖలోని విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్ కళాశాలలు గూగుల్‌తో కలిసి ఆధునిక పరిశోధనల్లో భాగమయ్యే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలిక ప్రభావం చూస్తే రాష్ట్ర జీడీపీ వృద్ధి వేగవంతం అవుతుంది. ఆంధ్రప్రదేశ్ దక్షిణాసియాలోనే డిజిటల్, టెక్నాలజీ హబ్‌గా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ వినియోగం వల్ల సుస్థిరాభివృద్ధిలో ముందడుగు వేస్తుంది. మొత్తంగా చూసుకుంటే, ఈ ప్రాజెక్ట్ ఆర్థిక అభివృద్ధి, టెక్నాలజీ పురోగతి, గ్రీన్ ఎనర్జీ ప్రోత్సాహం, ఆధునిక విద్యావకాశాలు అన్నీ సమన్వయం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చే "గేమ్ ఛేంజర్"గా నిలుస్తుంది.

# గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తలమానికం

- ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

అమరావతి (చైతన్యరథం): విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖకు డేటా సెంటర్ తలమానికంగా మారుతుందన్నారు. డేటా సెంటర్ ఏర్పాటుతో ఉత్తరాంధ్రలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో విశాఖను భూ కబ్జాలు, అరాచకాలు, అక్రమాలు, గంజాయితో విధ్వంసం చేస్తే కూటమి ప్రభుత్వం కంపెనీలను తీసుకొచ్చి ఐటి హబ్ గా మారుస్తోందన్నారు. డేటా సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఐటీ మంత్రి నారా లోకేష్‌కి విశాఖ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఒక ప్రకటనలో మంత్రి డా.డోలా స్వామి పేర్కొన్నారు.



# కుప్పం.. ఇక గ్లోబల్ బ్రాండ్!

- హిందాల్కో అత్యాధునిక ప్లాంట్
- ఐ ఫోన్ విడిభాగాల తయారీ
- రూ. 586 కోట్ల పెట్టుబడి
- సీఎం చంద్రబాబు దక్షతకు నిదర్శనం




అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రప్రగతి విషయంలో ఏ ఒక్క అవకాశాన్ని వదలడం లేదు. అలాగే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో, పెట్టుబడులను ఆకర్షించడంలో అనితర సాధ్యమనే రీతిలో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన సొంత నియోజకవర్గమైన కుప్పానికి భారీ పెట్టుబడితో హిందాల్కో సంస్థ రానున్నది. దీంతో కుప్పం ప్రాంతం ఒక కొత్త పారిశ్రామిక విప్లవానికి వేదిక కాబోతోంది. ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం తయారీ సంస్థల్లో ఒకటైన హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్, కుప్పంలో రూ. 586 కోట్లతో ఒక అత్యాధునిక అల్యూమినియం ఎక్స్‌ట్రూజన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

ఈ ప్లాంట్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం అల్యూమినియం ఉత్పత్తులను మాత్రమే కాదు, యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్‌ల ఛాసిస్ (బాడీ)లను ప్రత్యేకంగా తయారు చేస్తుంది. ఐ ఫోన్లు ఇండియా నుంచి భారీగా ఎగుమతి అవుతున్నాయి. బెంగళూరు సమీపంలో ప్లాంట్ కూడా ప్రారంభమయింది. కుప్పం కూడా బెంగళూరుకు సమీపంలోనే ఉంటుంది. అందుకే అక్కడ ప్లాంట్ పెట్టాలని హిందాల్కో నిర్ణయించుకుంది.

ఆదిత్య బిర్లా గ్రూప్‌లో ఒక ప్రముఖ సంస్థ అయిన హిందాల్కో.. అల్యూమినియం, రాగి ఉత్పత్తుల తయారీలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. కేవలం భారతదేశానికే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో దీని వ్యాపార కార్యకలాపాలు విస్తరించి ఉన్నాయి. ఆటోమొబైల్స్, విమానాలు, ప్యాకేజింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి అనేక రంగాలకు ఈ సంస్థ కీలకమైన ఉత్పత్తులను అందిస్తుంది. లక్షల కోట్ల టర్నోవర్ కలిగిన ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా వేలమందికి ఉపాధి కల్పిస్తోంది. కుప్పం ప్లాంట్ పై రూ. 586 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్లాంట్ యాపిల్ గ్లోబల్ సప్లై చైన్‌లో ఒక కీలకమైన భాగం కాబోతోందని పారిశ్రామిక కవర్గాలు చెబుతున్నాయి. ఈ ప్లాంట్ నిర్మాణం ద్వారా సుమారు వెయ్యి ఉద్యోగాలు లభించనున్నాయి. దీనిని కీలకమైన విడిభాగాలను ఉత్పత్తి చేసే దిశగా ఒక ముందడుగుగా చెబుతున్నారు. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఐఫోన్ విడిభాగాలను ఇప్పుడు భారతదేశంలోనే తయారు చేయడం అనేది దేశ పారిశ్రామిక అభివృద్ధికి, సాంకేతిక పురోగతికి ఒక గొప్ప సంకేతమని సంతృప్తి వ్యక్తమవుతోంది. హిందాల్కో లాంటి ప్రపంచ స్థాయి సంస్థ పెట్టుబడి పెట్టడం వల్ల, ఈ ప్రాంతం మరిన్ని పెట్టుబడులకు కేంద్రంగా మారే అవకాశం ఉంది. కుప్పంలో హిందాల్కో ప్రాజెక్టు నీకు రాష్ట్ర పెట్టుబడి ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపీబీ) అతి త్వరలో ఆమోదిస్తుందని అంటున్నారు. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో ఒక మైలురాయి అవుతుందనడంలో సందేహం లేదంటున్నారు అధికారులు.

ఈ భారీ ప్రాజెక్టుకు ఆ సంస్థ కుప్పంనే ఎన్నుకోవడానికి అది ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కావడమే కాకుండా.. భౌగోళికంగా బెంగళూరు మరియు చెన్నై వంటి ప్రముఖ పారిశ్రామిక నగరాలకు దగ్గరగా ఉండటంతో పెట్టుబడులకు ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోంది. బెంగళూరు నుంచి కేవలం 120 కిలోమీటర్ల దూరంలో ఉండడం కుప్పంకు ప్లస్ పాయింట్. ఇక చెన్నై నుంచి కుప్పం మధ్య దూరం 200 కిలోమీటర్లు మాత్రమే. ఈ రెండు నగరాల మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునే వెసులుబాటు ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారికి ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనకు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక బోర్డు – ఎస్ఐపీబీ ఆమోదం తెలపనుంది. ఈ పెట్టుబడి ఏపీ చరిత్రలో కీలకం కానుంది. అన్ని సవ్యంగా జరిగితే హిందాల్కో ప్రాజెక్టు 2027 నాటికి పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. దాదాపు ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని చెబుతున్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 2025–30 కింద ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలపనుంది. దీంతో ఈ సంస్థకు సబ్సిడీ కింద ల్యాండ్, ఇతర ప్రోత్సాహకాలు అందిచనున్నారు.

# రాష్ట్ర రైతులకు శుభవార్త

- గంగవరం పోర్టుకు చేరిన 10,350 మెట్రిక్ టన్నుల యూరియా
- సీఎం చంద్రబాబు చొరవతో వారం ముందుగా రాక
- కేంద్రానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు
- యుద్ధప్రాతిపదికన జిల్లాలకు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ, ఎరువుల మంత్రితో మాట్లాడటంతో రాష్ట్రానికి మరో 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టుకు గురువారం చేరుకున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియాను వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతోనే ఇంత త్వరితగతిన యూరియా రాష్ట్రానికి చేరుకుందన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ (ఐపియల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టి యూరియా అవసరాలను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ, ప్రణాళికా బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాలకు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే, అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ కమిషనర్ డిల్లీ రావును మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. సెప్టెంబర్ నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్‌కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరా చేసేందుకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు. రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్‌కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు. రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్‌కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని మంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు పంపించకుండా, పక్కదారి పట్టించకుండా, అధిక ధరలకు అమ్మకుండా.. నిఘా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేసి ,కసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీల ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీసు, విజిలెన్స్, రెవెన్యూ, పరిశ్రమల అధికారులతో సంయుక్త బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నామని తెలిపారు

# మరింత శక్తివంతంగా భారత్



- తిరుమల శ్రీవారిని ప్రార్థించా
- ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్
- మంత్రి నారాయణతో కలిసి స్వామివారి దర్శనం
- శేష వస్త్రంతో సత్కరించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- అనంతరం కంచిమఠాన్ని సందర్శించిన రాధాకృష్ణన్, నారాయణ

తిరుమల (చైతన్యరథం): ప్రపంచ దేశాలలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదగాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. రాధాకృష్ణన్‌తో పాటు, మంత్రి నారాయణ గురువారం తిరుమల శ్రీవారి నైవేద్య విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. రాధాకృష్ణన్‌ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల రాధాకృష్ణన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికత ఒక్కటే ఉన్నతమైన మానవ జీవన విధానమని, ఆధ్యాత్మికతతో స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. స్వామి అనుగ్రహంతో దేశప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు. తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతిలోని కంచి మఠాన్ని ఆయన సందర్శించారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి అనుగ్రహం పొంది ఆశీస్సులను అందుకున్నారు. ఆయన వెంట మంత్రి నారాయణ, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉన్నారు. తిరుమల, తిరుపతి పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి రాధాకృష్ణన్ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆయనకు మంత్రి నారాయణ, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వీడ్కోలు పలికారు. బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. మంత్రితోపాటు బీజేపీ నాయకులు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు ఉన్నారు.






# సమస్యలు తీరుస్తా

**- విశాఖ పార్టీ కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తలను కలుసుకున్న మంత్రి లోకేష్**

**- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ**

విశాఖపట్నం (చైతన్యరథం): పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశాఖ చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. గురువారం సాయంత్రం విశాఖ పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలను కలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి.. వివిధ సమస్యలపై వారి నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ప్రతి విజ్ఞప్తిని పరిశీలించారు. ఆయా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.











# మరో నాలుగురోజులు వర్షాలు

- **ప్రభుత్వం అప్రమత్తం**
- **అధికారులతో మంత్రులు అనిత, గొట్టిపాటి సమీక్ష**

అమరావతి (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో ఏపీలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. అల్లూరు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందన్నారు. ఉత్తర,దక్షిణ కోస్తాలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, కోనసీమ, ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు: మంత్రి అనిత

బంగాళాఖాతంలో అల్పపీడనంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుసున్న నేపథ్యంలో అధికారులతో హెూంమంత్రి అనిత గురువారం సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రమాదకర హెూర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.



### విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి



మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో తలెత్తిన విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

### పెరుగుతున్న కృష్ణా

కృష్ణానదిలో వరద ప్రవాహం పెరుగుతోంది. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 3.06లక్షల క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 3.62 లక్షల క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.69, ఔట్ ఫ్లో 3.17 లక్షల క్యూసెక్కులుగా ఉంది. పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 3.13, ఔట్ ఫ్లో 3.72 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 3.93 లక్షల క్యూసెక్కులుగానే ఉంది.

మరోపక్క గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 5గంటలకు భద్రాచలం వద్ద ప్రస్తుతం 37.70అడుగులు, కూనవరం వద్ద 15.78 మీటర్లు, పోలవరం వద్ద 10.16 మీటర్ల నీటిమట్టం నమోదయింది. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.31లక్షల క్యూసెక్కులుగా ఉంది. శుక్రవారానికి దాదాపు మొదటి హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉంది. కృష్ణా,గోదావరి నదిపరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు,కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని అధికారులు హెచ్చరించారు.

## సోమశిల, కండలేరు జలాశయాల్లో

# 100 టీఎంసీల నీటి నిల్వలు

- నెల్లూరు జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం
- రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం
- నదుల అనుసంధానానికి సీఎం చంద్రబాబు బృహత్తర ప్రణాళిక
- భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీటిని అందించడమే ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్లు ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండడం జిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలశయాలైన సోమశిల, కండలేరు సుమారు 90 నుంచి 100 టీఎంసీల నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి, జిల్లా ప్రజలకు శుభపరిణామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్థవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో వున్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటిపంటకు దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్లు అందించినా ఇంకా మిగులు నీళ్లు ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండోపంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు, నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్లు ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్లు నిల్వ వున్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. రైతులు కూడా ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని, అనవసరంగా వృథా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృథాగా పోకూడదనే ధ్యేయంతో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వర్షాకాలంలో రిజర్వాయర్లన్నింటిలో సమృద్ధిగా నీటిని నింపడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కృష్ణ,గోదావరి, పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని చెప్పారు. నదుల అనుసంధానికి దాదాపు 84 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎం చర్చిస్తున్నారని మంత్రి చెప్పారు. అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పూర్తవుతుందన్నారు. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం కూడా మొదలవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేశామన్నారు. భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవచౌదరి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భూమి రికార్డులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- టీడీపీ నేతలకు బాధితుడి విన్నపం
- హైవే పనుల పేరుతో భూ ఆక్రమణ
- సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన ప్రజలు
- అర్జీలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, గొట్టిముక్కల రఘురామరాజు



అమరావతి (చైతన్యరథం): తన పొలానికి సంబంధించిన రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం శివారు చిన్నగదిలి మండలం మధురవాడ గ్రామానికి చెందిన శేశెట్టి సూర్యనారాయణ టీడీపీ నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి.. తమ గ్రామంలో సర్వే నెం.296/14లోని 5.39 సెంట్ల మెట్ట భూమికి సంబంధించి తన పేరున పట్టాదారు పాస్ పుస్తకం, 1బి మంజూరయిందని తెలిపారు. ఖాతా నెం.42 ద్వారా సదరు భూమికి సంబంధించిన రెవెన్యూ శాఖకు చెల్లించాల్సిన పన్నులు చెల్లించి వ్యవసాయం చేస్తున్నాను. కానీ పొలానికి సంబంధించి రికార్డులను ఆన్ లైన్‌లో నమోదు చేయడం లేదు. దయవుంచి భూమిని తన పేరుమీద ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు, ఏపీ స్టేట్ బిల్డింగ్, ఇతర కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలపై తరలివచ్చిన ప్రజల నుంచి టీడీపీ నేతలు అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

కడప జిల్లా ఒంటిమిట్ట మండలం చెంచుగారిపల్లె గ్రామానికి ఎంవీ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. కడప ఏపీఎమ్ఎస్ఐడీసీ డివిజన్ కింద టెక్నికల్ అసిస్టెంట్/అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా అవుట్‌సోర్సింగ్ కింద 2009 నుండి విధులు నిర్వర్తిస్తున్న తనను అకారణంగా తొలగించారని ఫిర్యాదు చేశారు. 2005లో నిర్మించిన రిమ్స్ జనరల్ హాస్పిటల్లో ఎలక్ట్రికల్ రిపేర్లు, రీప్లేస్మెంట్లు జరగలేదు. 2021లో గత ప్రభుత్వం రూ.75 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచినా పనులు జరగలేదు. 2023 జూలై 23న భారీ వర్షాల కారణంగా పాత అండర్‌గ్రౌండ్ కేబుల్స్ దగ్ధమై కరెంటు సరఫరా నిలిచిపోయింది. వెంటనే సంబంధిత మరమ్మతులు చేసి కరెంటు సరఫరా పునరుద్ధరించానని తెలిపారు. అయినప్పటికీ కరెంటు పోవడానికి తననే కారణంగా చూపించి 15 ఏళ్ల సర్వీసును గుర్తించకుండా విధుల నుంచి తప్పించారు. కోర్టును ఆశ్రయించగా 2023 జూలై 28న తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించినా ఇప్పటి వరకు అమలు చేయలేదు. దయవుంచి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామానికి చెందిన పీవీ రమేశ్వర్ రమేష్ విజ్ఞప్తి చేస్తూ.. నేషనల్ హైవే పనుల పేరుతో తమ భూముల్లో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలను తొలగించాలని కోరారు. తమ గ్రామంలో నేషనల్ హైవే 340బీ రోడ్డు పక్కన 20 ఎకరాల వ్యవసాయ భూమి, తన భార్య పీవీ మహాలక్ష్మీ పేరు మీద 4.96 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. ద్వారకామాయి కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నేషనల్ హైవే 340బీ పనుల కోసం అనుమతి లేకుండా అక్రమంగా హాట్ కంకర-తారు మిక్సింగ్ ఫ్యాక్టరీ, సిమెంట్ కంకర మిక్సింగ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. సీనియర్ సర్వేయర్ ముత్తు రామనాయుడు, లక్ష్మి నరసింహన్ కలిసి భూమిని తాత్కాలికంగా మాత్రమే ఉపయోగిస్తారని ఎటువంటి ఫ్యాక్టరీలు ఉండవని నమ్మబలికి, తరువాత మోసపూరితంగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేశారు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమిని తమకు ఇప్పించాలని కోరారు.

# నేడు విశాఖ వేదికగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న మంత్రి నారా లోకేష్
- పాల్గొననున్న ఏపీలోని అంతర్జాతీయ క్రీడాకారులు
- వేడుకల్లో భాగంగా 480 మంది క్రీడాకారులకు సన్మానం
- కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో శాప్ చైర్మన్ రవినాయుడు



విశాఖపట్టణం (చైతన్యరథం): దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్‌ను స్మరించుకుంటూ ఈనెల 29న విశాఖపట్టణం వేదికగా జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం విశాఖపట్టణంలోని ఏయూ కన్వెన్షన్ హాలులో జరగనున్న "నేషనల్ స్పోర్ట్స్ డే" సెలబ్రేషన్స్‌కు విచ్చేస్తున్న సందర్భంగా శాప్ ఉన్నతాధికారులు, డైరెక్టర్లతో కలిసి కార్యక్రమ ఏర్పాట్లను గురువారం రవినాయుడు పరిశీలించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో శాప్ చైర్మన్ మాట్లాడారు. గతానికి భిన్నంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నామన్నారు. విశాఖలోని ఏయూ కన్వెన్షన్ వేదికగా జరిగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడాకారులను సన్మానిస్తున్నామన్నారు. వేడుకలకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని, రాష్ట్రంలోని అంతర్జాతీయ క్రీడాకారులు, నేషనల్, ఖేలో ఇండియా, ఏషియన్ పోటీల విజేతలందరూ హాజరవుతున్నారని వివరించారు. శాప్ చరిత్రలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా తొలిసారి అమరావతి ఛాంపియన్ షిప్ పేరుతో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించామన్నారు.480 మంది క్రీడాకారులను శుక్రవారం ఘనంగా సత్కరించబోతున్నామన్నారు.

ఆగస్ట్ నెలను స్పోర్ట్స్ నెలగా చేసేందుకు యోచిస్తున్నామన్నారు. ఈ ఏడాది 24,700 మంది క్రీడాకారులను భాగస్వామ్యం చేశామని, వచ్చే ఏడాది నిర్వహించే నేషనల్ స్పోర్ట్స్ డేలో లక్ష మంది క్రీడాకారులను భాగస్వామ్యం చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం క్రీడలను కనీసం పట్టించుకోలేదని, నేడు క్రీడలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. రాత పరీక్ష లేకుండా ప్రభుత్వ ఉద్యోగవకాశాలు కల్పిస్తూ క్రీడాకారుల 40 ఏళ్ల కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. డీఎస్సీలో 3 శాతం స్పోర్ట్స్ కోటాలో 421 పోస్టులను క్రీడాకారులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. భవిష్యత్‌లో వచ్చే నోటిఫికేషలన్నిటిలో మూడు శాతం స్పోర్ట్స్ కోటాలో క్రీడాకారులకు పోస్టులు కేటాయిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రాను రాజకీయంగా వాడుకొని నిధులు దుర్వినియోగం చేసిందని, విజిలెన్స్ నివేదికలో అవినీతి జరిగిందని తేటతెల్లమైందని అన్నారు. ఆడుదాం ఆంధ్రా అవినీతిలో ఎవరినీ విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పీబీవీఎస్ఎన్.బుచ్చిరాజు, ఎస్.సంతోష్ కుమార్, శాప్ ఏవో వెంకటరమణ నాయక్, టీఎస్ఓ రమణమ్మ, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయరావు, డీఎస్డీవో వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ అసత్య ప్రచారం

- దేశంలో ఎక్కడాలేని విధంగా రూ.33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు
- మంత్రి లోకేష్ హామీ మేరకు మెగా డీఎస్సీతో టీచర్ పోస్టుల భర్తీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో వైసీపీ నేతలు అసత్యాలు చెబుతూ విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ప్రారంభించారు. ముందుగా జార్లపాలెం - చెరువుకొమ్ముపాలెం తారురోడ్డును రూ. కోటి వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అలాగే అద్దంకి - కొణికి రోడ్డు నుంచి దాసుల కాలనీ వరకు రూ.30 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... అభివృద్ధి అంటే ఏమిటో గత 15 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు నష్టం కలిగేలా వైసీపీ నేతలు అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పింఛన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు ఎవరికీ పింఛన్లు ఆగలేదని, ఎవరినీ తొలగించలేదని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపు విషయంలో రూ.2 వేల నుంచి రూ.3 వేల పెంచడానికి జగన్‌కు 5 ఏళ్లు పట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఒక్క సంతకంతోనే రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు ఐదు రూపాయిలకే నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# అర్హుల పింఛన్లు తొలగించం

- వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మొద్దు
- వైసీపీ హయాంలోనే కుట్రతో పేదల పింఛన్లు తొలగింపు
- రైతులకు సకాలంలో సరిపడా యూరియా పంపిణీ
- అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టీకరణ
- 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో 101 మంది లబ్ధిదారులకు రూ.57.70 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బిల్ క్లింటన్ ఫౌండేషన్, టాటా ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ ఆరోగ్య సేవలు అమలు చేసి ప్రతి పౌరునికి అవసరమైన వైద్య సేవలను అందించి వైద్య ఖర్చు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. గడచిన ఏడాది కాలంలో కొండపి నియోజకవర్గంలో 732మంది లబ్ధిదారులకు 6కోట్ల 31 లక్షల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. అనర్హుల పింఛన్లు తొలగించాలంటూ అన్ని వర్గాల ప్రజల నుండి విజ్ఞప్తులు అందడంతో పరిశీలన కార్యక్రమం చేపట్టామని, అర్హులైన ఏ ఒక్కరి పింఛన్ తొలగించబోమని మంత్రి స్పష్టం చేసారు. రైతులకు సకాలంలో సరిపడా యూరియా పంపిణీ చేస్తున్నామని అలాగే, బర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. పొగాకు రైతులకు అదనపు రుసుం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డా. స్వామి స్పష్టం చేశారు.

## ఏపీ క్రీడాకారులకు తీపికబురు

- రూ.4.9 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలు విడుదల
- 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు



విజయవాడ (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.4.9కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ.4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని గురువారం ఒక ప్రకటనలో రవినాయుడు పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**లబ్ధి పొందిన క్రీడాకారులు..**

కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాధియా అల్మాస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహిత, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబా, గంపా ఆదిత్య వరుణ్, వి.మౌనిక, నాగ జ్ఞానదివ్య, తదితరులు ఉన్నారు.

## 63 మంది ప్రభుత్వ వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి

- నిబంధనల్ని సడలించిన ప్రభుత్వం
- 9 మంది డీడీలకు జేడీలుగా ప్రమోషన్
- మంత్రి జోక్యంతో 20 ఏళ్ల తర్వాత మోక్షం
- పోస్టింగ్‌లను ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ వైద్య కళాశాల్లో ప్రొఫెసర్ల కొరతను అధిగమించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 63 మందికి పదోన్నతి లభించింది. జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసి) నియమాల మేరకు వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నియమాలను సడలించింది. నిబంధనల మేరకు అసోసియేట్ ప్రొఫెసర్ గా మూడేళ్ల పనిచేసిన వారు ప్రొఫెసర్ పదోన్నతికి అర్హులు. దీనిని సడలింపు చేస్తూ...ఒక ఏడాది అనుభవమున్న అసోసియేట్ ప్రొఫెసర్లను కూడా ప్రొఫెసర్లుగా నియమించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు 11 క్లినికల్ విభాగాలు, 2 నాన్ క్లినికల్ విభాగాల్లో 63 మందిని డీపీసీ (డిపార్టమెంటల్ ప్రమోషన్ కమిటీ) పదోన్నతికి సిఫారసు చేసింది.

ఈవిధంగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు పోస్టింగులిస్తూ వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

పదోన్నతి పొందిన వారిలో అప్తమాలజీ విభాగంలో 11 మంది, డెర్మటాలజీలో 9, ఇఎన్‌టి, ఆర్థోపెడిక్స్‌లో ఏడుగురు చొప్పున, ఎనస్థీషియా, పిడియాట్రిక్స్‌లో ఐదుగురు చొప్పున, సైక్రియాట్రీలో నలుగురు, జనరల్ సర్జరీలో ముగ్గురు, జనరల్ మెడిసిన్‌లో ఇద్దరు, రేడియాలజీలో ఇద్దరు, గైనకాలజీలో ఒకరు ఉన్నారు.

నాన్ క్లినికల్ సబ్జెక్టులకు సంబంధించిన ఫోరెన్సిక్ మెడిసిన్‌లో ఐదుగురు, కమ్యూనిటీ మెడిసిన్ లో ఇద్దరు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు.

**లక్ష్యానికి చేరువగా...**

ఎన్ఎంసి నిబంధనల మేరకు మొత్తం 74 మందిని ప్రొఫెసర్లుగా ప్రమోట్ చేసేందుకుగాను నిబంధనల్ని సడలించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ లక్ష్యానికి చేరువగా పదోన్నతికి 63 మంది అంగీకరించడం హర్షదాయకమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పదోన్నతికి అంగీకరించిన వీరిలో 35 మంది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోనూ, 38 మంది పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేయడానికి అంగీకరించగా....ఆ మేరకు మంత్రి వారికి పోస్టింగులిచ్చారు.

**20 ఏళ్లకు ప్రమోషన్**

వైద్యారోగ్య శాఖలో దీర్ఘకాలం పదోన్నతికి నోచుకోని డెప్యూటీ డైరెక్టర్ల (డీడీ)కు ఎట్టకేలకు ప్రమోషన్ లభించింది. సర్వీసు నియమాల ప్రకారం రెండేళ్ల డీడీగా పనిచేసిన వారు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతికి అర్హులు. అయినా, డీపీహెచ్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు డెప్యూటీ డైరెక్టర్లు 18 నుండి 20 సంవత్సరాలుగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారు.

మరో ఇద్దరు 11 సంవత్సరాలకు పైగా నిరీక్షిస్తున్నారు. మంత్రి ప్రత్యకుమార్ యాదవ్ జోక్యంతో వారికి ప్రమోషన్ లభించగా ఆ ఏడుగురికి గురువారం మంత్రి పోస్టింగులిచ్చారు. పదోన్నతి పొందిన వీరు ప్రస్తుత స్థానాల్లోనే జేడీలుగా కొనసాగుతారు.

మందుల నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు డెప్యూటీ డైరెక్టర్లకు పదోన్నతిపై జాయింట్ డైరెక్టర్లుగా మంత్రి పోస్టింగులిచ్చారు.రాజాభానును హెడ్ క్వార్టర్స్‌లోనూ, పాండురంగ ప్రసాద్‌ను విశాఖపట్నంలోనూ పోస్ట్ చేశారు.

# గ్రామ వైద్యసేవలకు మహర్దశ

- రూ.1,129 కోట్ల వ్యయంతో 4,472 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల భవనాల నిర్మాణానికి ఆమోదం
- ఏడాదిలోగా పనులు పూర్తి చేయాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం
- 80 శాతం మేర కేంద్రం సాయమందిస్తుందని వెల్లడి
- శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 భవనాలు
- 12 జిల్లాల్లో 200 పైచిలుకు భవనాల నిర్మాణం

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం 4,472 గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు భారీ వ్యయంతో సొంత భవనాల్ని నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణాల కోసం రూ.1129 కోట్లు వ్యయం చేయనుంది. 26 జిల్లాల్లో 10,032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు వైద్య సేవల్ని అందిస్తున్నాయి. వీటిలో 1,086 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు) ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి. మిగిలిన వాటిలో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నందున ప్రజలకు వైద్య సేవలందించే క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులపై ఉన్నతస్థాయి అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.1129 కోట్ల వ్యయంతో 4,472 గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాలు నిర్మించడానికి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా గత ప్రభుత్వం నిర్మాణ పనుల్ని చేపట్టి నిధుల విడుదలలో జాప్యం కారణంగా అసంపూర్తిగా మిగిలిపోయిన 2,309 భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తారు. దీంతో పాటు మరో 2,163 నూతన భవన నిర్మాణ పనుల్ని పిఎం-అభిం(696 భవనాలు), 15వ ఆర్థిక సంఘం నిధులతో(1467 భవనాలు) చేపడతారు. హెల్త్ క్లినిక్‌లకు సొంత భవనాల ప్రాధాన్యత దృష్ట్యా ఈ నిర్మాణ పనుల్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని, ఈమేరకు నిర్మాణ పనులు చేపట్టనున్న పంచాయితీరాజ్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు.

**గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన పనులు**

మొత్తం 8,946 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం 3,105 భవనాల్ని మాత్రమే నిర్మించింది. ఎన్ఆర్ఇజియస్, ఎన్‌హెచ్ఎం నిధులతో మరో 2,309 భవన నిర్మాణ పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిపివేసింది. ఇలా చేపట్టిన 5,414 భవన నిర్మాణాలకు ఒక్కోదానికి రూ.8.75 లక్షలు చొప్పున కేంద్రమిచ్చే ఎన్ఆర్ఇజియస్ నిధులను వాడారు. 2019-20 నాటి రేట్ల ప్రకారం ఒక్కో భవనం నిర్మాణానికి రూ.20.80 లక్షలుగా అప్పట్లో నిర్ధారించారు. ఎన్ఆర్ఇజియస్ నిధులకు అదనంగా ఒక్కో భవన నిర్మాణానికి ఎన్‌హెచ్ఎం పథకం కింద రూ. 12.05 లక్షలను కేటాయించగా ఇందులో కేంద్రం 60 శాతం వాటాను అందించింది. అయినా నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయి.



**భారీగా కేంద్ర సాయం**

గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మున్నెన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామంలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం ప్రారంభించారు. ఈ మేరకు రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ లకు సొంత భవనాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సాయమందించిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన నిర్మాణ పనులకు, ఇప్పుడు చేపట్టనున్న నిర్మాణ పనులకు అవసరమయ్యే మొత్తం ఖర్చులో 80 శాతాన్ని కేంద్రమే అందిస్తోందని మంత్రి తెలిపారు.

హెల్త్ క్లినిక్ నిర్మాణాల కోసం ఎన్‌హెచ్ఎం, పిఎం-అభిమ్ పథకాల కింద కేంద్రం 60 శాతం ఖర్చును భరిస్తుందని, దీంతోపాటు 100 శాతం గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులతో కూడా హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులను చేపడుతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఈ మేరకు ఇప్పటి వరకు చేపట్టిన నిర్మాణ పనులు, ఇప్పుడు ఆమోదించిన నిర్మాణ పనులకు మొత్తం రూ.2,254 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో రూ.1,808 కోట్లు కేంద్ర సాయమని మంత్రి తెలిపారు. దరిమిలా... రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు అయ్యే మొత్తం ఖర్చులో 80 శాతం కేంద్రమే అందిస్తోందని మంత్రి విశదీకరించారు.

రాష్ట్రంలో మరో 1,379 నూతన భవనాలను రూ.753 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉందని, వీటిని 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పూర్తి గ్రాంటుగా లభించే ఈ నిధులతో కలిపి రాష్ట్రంలో హెల్త్ క్లినిక్ భవనాలకు అయ్యే మొత్తం ఖర్చులో 85 శాతం కేంద్రమే ఇచ్చినట్లవుతుందని మంత్రి వివరించారు. ఈ భారీ సాయానికి ప్రధాన మంత్రి మోదీకి మంత్రి సత్యకుమార్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

**జిల్లాల వారీగా భవన నిర్మాణ వివరాలు**

రూ.1129 కోట్ల వ్యయంతో చేపట్టనున్న భవన నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 284 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సొంత భవనాలు ఏర్పడనున్నాయి. తరువాతి క్రమంలో నంద్యాల జిల్లాలో 272, ఏలూరు జిల్లాలో 263, కోనసీమ జిల్లాలో 242, కృష్ణా జిల్లాలో 240, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 239, చిత్తూరు జిల్లాలో 229, బాపట్ల జిల్లాలో 211, పార్వతీపురం మన్యం జిల్లాలో 205, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో 203 చొప్పున, అనకాపల్లి జిల్లాలో 200 నూతన భవనాలు ఏర్పడతాయి.

గుర్తించిన అవసరాల మేరకు...రాయలసీమలోని తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఒక్కోచోట 100కి పైగా నూతన భవనాల్ని నిర్మిస్తారు.

# సామాన్యుడి నుంచి ఒక సంస్థకు చైర్మన్‌గా

- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- ముఖ్యమంత్రి ఆశయసాధనకు శక్తి వంచన లేకుండా కృషి
- ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజల కోసం అనేక పోరాటాలు
- ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు
- అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

అమరావతి (చైతన్యరథం): సామాన్యుడనైన తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో పదవులు ఇచ్చి ప్రోత్సహించారని ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తెలిపారు. బోర్డు చైర్మన్‌గా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) గురువారం తాడేపల్లిలోని శ్రీనివాస కన్వెన్షన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా తనను నియమించడం సంతోషంగా ఉందని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తన శాయశక్తులా పనిచేసి ఆ పదవికి వన్నె తెస్తానన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేసి వారికి న్యాయం చేస్తానన్నారు. అంతేకాకుండా నాయకుడి పిలుపును అందుకుని పనిచేయడమే అలవాటుగా చేసుకున్నానన్నారు. తనకు పదవి రావడంలో అండగా ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తాడేపల్లిగూడెంకు చెందిన ప్రతి ఒక్కరూ తన వెంటే నిలవటం ఎప్పటికీ మరువలేనన్నారు. తన కోసం తాడేపల్లిగూడెం నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 5 సంవత్సరాల పాటు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనపై ఎన్నో పోరాటాలు చేశామన్నారు. తాను చేసిన అన్ని పోరాటాల్లో నియోజకవర్గానికి చెందిన ప్రజలు తన వెంటే నిలిచి కలిసి వచ్చారన్నారు.. ముందుగా వేదికపై ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఉదయం 11 గంటలకు చైర్మన్ గా మల్లికార్జునరావు ప్రమాణ స్వీకారం చేశారు.

**పోరాటాల వీరుడు వలవల: మంత్రి గొట్టిపాటి**

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల్లో ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి వలవల మల్లికార్జునరావు అన్నారు. కూటమి పొత్తులో భాగంగా మల్లికార్జునరావుకు ఎమ్మెల్యే టికెట్ రాలేదని, దాని పర్యవసానంగానే ఇప్పుడు చైర్మన్ పదవి వచ్చిందన్నారు. కూటమి సభ్యుల్లో ఏమైనా సమస్యలు ఉంటే అందరూ కూర్చుని



మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్‌గా వలవల మల్లికార్జునరావు మరింత పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటారని ఆశిస్తున్నానన్నారు.

**ప్రాముఖ్యత ఉన్న పదవి: మంత్రి సుభాష్**

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కార్మిక శాఖలో 3 బోర్డులు ఉంటాయన్నారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ఆ బోర్డుకు ఉన్న ప్రాముఖ్యతపై ఆలోచించి వలవల మల్లికార్జునరావుకు చైర్మన్ పదవిని అందించారన్నారు. గత ప్రభుత్వంలో ఈ బోర్డును విచ్ఛిన్నం చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన సంస్థకు చైర్మన్‌గా మల్లికార్జునరావును నియమించారన్నారు. వైసీపీ పాలనలో 5 సంవత్సరాలు మల్లికార్జునరావు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను రద్దు చేసినా ఈయన ఎంతో మంది సహకారంతో నిర్వహించారన్నారు.

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఒక మంచి నాయకుడుకి ఒక మంచి పదవిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అందించటం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా ఆ పిలుపును అందుకుని మల్లికార్జునరావు పనిచేశారన్నారు.

మాజీ మంత్రి, శాసనసభ్యులు పితాని సత్యన్నారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు మీద పోరాటం చేయడంలో మల్లికార్జునరావుకు ఎవరూ సాటి రారన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, బడేటి రాధ (చంటి), ఆప్కో చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జిగా చమర్తి జగన్మోహన్ రాజు

అమరావతి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్ అందాలి

- అర్హత ఉన్నా రాలేదంటే కలెక్టర్లదే బాధ్యత
- సీఎస్ విజయానంద్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హతగల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఫించన్ అందించాలని, ఎక్కడైనా అర్హత ఉండి ఫించన్ రాలేదని ఫిర్యాదు వస్తే అందుకు సంబంధిత జిల్లా కలెక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ స్పష్టం చేశారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భూగర్భ జలాలు, ఐఈఎం కుసుమ్ పథకానికి భూ సంబంధిత అంశాలు, పింఛన్లు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు వాటి అమలు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్, సంబంధిత అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ముందుగా పింఛన్ల పంపిణీపై సీఎస్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పెన్షన్ అందేలా చూడాలని కలెక్టర్లుకు స్పష్టం చేశారు. ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా, మండల ప్రత్యేక అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అర్హత గలవారందరికీ తప్పనిసరిగా ఫించన్ అందేలా చూడాలన్నారు. అర్హత ఉన్నా ఫించన్ రాలేదని మీడియా, సోషల్ మీడియా లేదా మరే ఇతర మార్గాల్లోనైనా ఫిర్యాదులు వస్తే అందుకు ఆయా జిల్లా కలక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సీఎస్ విజయానంద్ పునరుద్ఘాటించారు. పెన్షన్ల తనిఖీకి సంబంధించి లక్షా 35 వేల మందికి నోటీసులు జారీ చేసి నెలరోజుల్లోగా ఎంపిడిఓలకు అప్పీలు చేసుకోవాలని తెలియజేశామన్నారు. వారిలో 88వేల 319 మంది ఎంపిడిఓలకు అప్పీలు చేసుకోగా ఇంకా 23వేల మంది అప్పీలు చేసుకోలేదని, నెలరోజుల గడువులోపు అప్పీళ్ళన్నీ పరిష్కరించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. పెన్షన్ల పంపిణీపై ఎక్కడా నెగిటివ్ ప్రసారం రాకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. అంతకు ముందు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, భూగర్భ జలాల పెంపు, పీఎం కుసుమ్ పథకానికి సంబంధించి భూసంబంధిత అంశాలు, జిల్లా జువనైల్ జస్టిస్ కమిటీలు ఏర్పాటు, యూరియా లభ్యత, తదితర అంశాలపై కలెక్టర్లతో సీఎస్ సమీక్షించారు.

# పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయనిధి



## ఎమ్మెల్యే గొండు శంకర్ వెల్లడి

శ్రీకాకుళం, (చైతన్యరథం): సీఎం సహాయ నిధి, పేదలకోసమేనని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన ఎనిమిది నిరుపేద కుటుంబాలకు చెందిన విశాఖ ఏ కాలనీ కార్యాలయంలో వీధుల శ్రీనివాస్ 1,02,143, ముంజేటి మహేష్ 62,470, జాగిలంకి హరి శంకర్ వరప్రసాద్ 62,557, గండి సీతారత్నం 35,800, ఉంగటి వీరప్పడు 23,500, బమ్మిడి రాములమ్మ 55,7 786,ముదసలి రాంబాబు 30,000, యర్ర రమణమ్మ 20,524 సీఎం సహాయ నిధిని చెక్కులను, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అందజేసి మాట్లాడుతూ పేదల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ ధ్యేయమని, అత్యవసర వైద్య చికిత్స అవసరమై, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, నిరుపేదలకు సాయం అందించటంలో బావినీత లోకేష్ బాబు, ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌తో, ఆరోగ్యవంతులయ్యారని, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సేవే, నా జీవిత గమ్యమన్నారు. ఎనిమిది కుటుంబాలకు 3,92,780 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నగర, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం

## అధికారులను ఆదేశించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు, (చైతన్యరథం): ప్రజాదర్బార్‌లో పాచిపెంట మండలం గురువునాయుడు పేట పంచాయతీ పరిధిలోని 11 గ్రామాల రైతులు, గత రెండు సంవత్సరాలుగా సబ్‌స్టేషన్‌లో ఓవర్‌లోడ్ కారణంగా విద్యుత్ సరఫరా ఎప్పటికప్పుడు అప్ అండ్ డౌన్ అవుతూ వ్యవసాయ పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి తెలియజేశారు. రైతుల సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగించేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మామిడిపల్లి పీఏసీఎస్‌కు కొత్త భవనం

## గ్రామస్తుల కోరికపై మంత్రి గుమ్మిడి సానుకూల స్పందన

సాలూరు మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన గ్రామస్థులు ప్రజాదర్బార్‌లో పాల్గొని పీఏసీఎస్ కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని అభ్యర్థించారు. గ్రామ ప్రజల అభ్యర్థనపై మంత్రివర్యులు వెంటనే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మామిడిపల్లిలో పీఏసీఎస బ్యాంక్ కార్యకలాపాలను త్వరలోనే నూతన భవనంలో ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.



# సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో సంతృప్తి



## నేరుగా వెళ్లి ఆరా తీసిన దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, ఉల్లగల్లు గ్రామంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి వరినాట్లు వేసి వారితో మాట మంతీ మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు వీరాయపాలెంలో రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేశారని అన్నదాత నిధులు వచ్చాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఎంతో సంతోషంగా వచ్చాయమ్మ అని చిరునవ్వుతో చెప్పారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు సకాలంలో అందుతున్నాయా, అధిక రేట్లకు అమ్ముతున్నారా... కల్తీ విత్తనాలు వస్తున్నాయా... వ్యవసాయ అధికారులు మీ దగ్గరకు వస్తున్నారా... అని వారిని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సమస్య నా సమస్యగా రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం కట్టుబడి పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఏం చదువుతున్నారు తల్లికి వందనం వచ్చిందా.. మీకు పెన్షన్ వస్తుందా ఇలా ప్రభుత్వ పథకాలు ఏవేవి మీకు అందుతున్నాయి, ఈ ఏడాది నాలుగు నెలల పాలన ఎలా ఉంది గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను గుర్తించారా అని రైతులతో కొద్దిసేపు లక్ష్మీ మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మీరు పొలం కౌలుకు ఇస్తున్నారా... సొంతగా చేసుకుంటున్నారా? కూలీలకు ఉపాధి హామీ అందుతుందా ఇలా ప్రభుత్వ పథకాలపై రైతులను అడిగి అన్ని వివరాలు తెలుసుకున్నారు. వారంతా కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తం చేయడం ఆనందంగా ఉందన్నారు.

# పెన్షన్లపై విషం చిమ్ముతున్న వైసీపీ ముఠా



## నమ్మొద్దని ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ పిలుపు అర్హులైనవరికీ అన్యాయ జరగదని భరోసా

విజయవాడ, (చైతన్యరథం): తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెన్షన్ అనేది ప్రజల హక్కుని పేదలకు భరోసా అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక్క అర్హుడు పెన్షన్ కూడా రద్దు చేయలేదని వైసిపి బ్యాచి జగన్ రెడ్డి పెన్షన్లు రద్దు చేస్తున్నారని, దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేస్తున్నారని దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలి మాజీ సభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దివ్యాంగుల పెన్షన్లపై వైసీపీ తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అర్హతలేని వారికి వైసిపి కార్యకర్తలకు తప్పుడు వైద్య సర్టిఫికెట్లతో ప్రభుత్వ ధనాన్ని కాజేశారని, ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం సమన్యాయంగా రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల వారికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ ఒక్కరూ అనుమాన పడవలసిన అవసరం లేదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల కోసమే పని చేస్తున్న ప్రభుత్వం అని, వైసిపి తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని నాగ జగదీష్ పిలుపునిచ్చారు. అనర్హులు గుర్తించేందుకు కూటమి ప్రభుత్వం సహజంగానే సదరం సర్టిఫికెట్లను పరిశీలిస్తుందని ఈ ప్రక్రియను వైసీపీ వక్రీకరించి దుష్ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని సోషల్ మీడియాలో విచిత్ర వేషధారణ వేసి ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అసలు పింఛన్లపై అంటే దెయ్యాలు వేదాలు వల్లించిన రీతిలో ఉందని నాగ జగదీష్ అన్నారు. 1000 పెన్షన్ పెంచుతామని ఎన్నికల్లో జగన్ రెడ్డి హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి 250 రూపాయలు పెంచుతామని యూటర్న్ తీసుకున్న విషయాన్ని వైసీపీ మరిచిపోయిందని నాగ జగదీష్ అన్నారు. ఇప్పుడు అదే పెన్షన్లపై జగన్ రెడ్డి అనుకూల మీడియా సాక్షిలో ఫేక్ బ్రతుకులు బతుకుతున్నారని దుష్ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య నాగ జగదీష్ అన్నారు. దేశములోనే మొట్టమొదటిసారి వృద్ధాప్య, వితంతు పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అంతేకాదు ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా అత్యధిక పెన్షన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమిదేనని నాగ జగదీష్ అన్నారు. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయిన విషయాన్ని జగన్ రెడ్డి జీర్ణించుకోలేక తన కూలి మీడియాలో సాక్షిలో రోజు అబూత్ కల్పనలతో అబద్ధ ప్రచారాలతో అసత్యాలతో ప్రజలు ఉతికి ఆరేసిన ప్రజా క్షేత్రంలో రావడానికి భయపడి, ఒకవేళ వచ్చిన తన పార్టీ కార్యకర్తలకు అక్రమ సంపాదనలో డబ్బులు తీసి రోజు కూలి ఇచ్చి రోడ్ షో లు చేస్తున్నాడని, ఇది ప్రజల గమనించి పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పిన జగన్ రెడ్డిలో పరివర్తనలేదన్నారు. ఇంకా క్రిమినల్ మైండ్‌తో మైండ్ గేమ్ ఆటలు ఆడుతున్నాడని ప్రజలు గమనించి కూటమి ప్రభుత్వాన్ని ప్రజల తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్... సూపర్ హిట్!

## తణుకు స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ఆరిమిల్లి వెల్లడి



తణుకు, (చైతన్యరథం): మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభను గురువారం తణుకులో నిర్వహించారు. ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీ మంత్రి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రోజా రమణి, తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సిరిగినీడి రాజ్యలక్ష్మి, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళ దేవి, అత్తిలి, తణుకు ఏఎంసీ చైర్మన్లు దాసం ప్రసాద్, కొండేటి శివ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పంచాయతీ కేంద్రాల్లో

## ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు

### రొప్పాలలో భూమి పూజచేసిన మంత్రి సవిత

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే రొద్దం మండలం పి రొప్పాల లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఇప్పటికే రొద్దం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూర్తి చేశామని త్వరలో కూడా ప్రారంభిస్తామన్నారు .అదేవిధంగా పరిగి మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతోందని పరిగి మండలంలో కూడా త్వరలో పూర్తిచేసి ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరిస్తామన్నారు.. అంతేకాకుండా నియోజకవర్గంలోని ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలో కూడా ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రారంభిస్తామని తెలియజేశారు.



## జగన్ అబద్ధపు ప్రచారాలకు 46 మంది వృద్ధులు బలి

### రూ. మూడువేల పింఛన్ల మొత్తాన్ని 6 వేలకు పెంచిన సీఎం చంద్రబాబు : టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగులకు 2024 ఎన్నికల్లో తాను అధికారులకు వస్తే పింఛన్లు పెంచుతానని జగన్ ఎన్నికల్లో చేసిన అబద్ధపు ప్రచారాలకు 46 మంది దివ్యాంగుల వృద్ధులు బలైపోయారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విరుచుకుపడ్డారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ అబద్ధపు ప్రచారాలకు ఎంతోమంది బలైపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 వేలు ఉన్న పింఛన్లు 6 వేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచారన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క దివ్యాంగునికి పింఛన్ రద్దు కాదని చంద్రన్న ఇచ్చిన హామీ నెరవేరిందని ఆయన తెలిపారు జగన్ పాలనలో ఆరు లక్షల పింఛన్లులను తొలగించారని అర్హత లేని వారికి పింఛను ఇచ్చి అర్హత ఉన్న దివ్యాంగుల నోరు కొట్టారని ఆయన ఎద్దేవా చేశారు వైసీపీ అబద్ధపు ప్రచారాన్ని దివాంగులు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జగన్ 5 ఏళ్ల పాలనలో పింఛన్లకు 84 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రన్న పాలనల్లో ఐదేళ్లలో 1, 70 వేల కోట్లు అంటే రెట్టింపు పింఛన్లులు ఇచ్చారని ఆయన తెలిపారు. 2014 - 2019లో చంద్రన్న పాలనలో 500 నుంచి 3వేల రూపాయలు పెంచారని, కిడ్నీ తలసేమియా తదితరుల వ్యాధులకు 5 వేల రూపాయలు, పూర్తి వైకల్యం చెందిన వారికి 5 వేల రూపాయలు ఇస్తున్నారని ఆయన తెలిపారు 2019- 2024 జగన్ ప్రభుత్వం దివ్యాంగులకు ఒక రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. 2024లో చంద్రబాబు పాలనలో దివ్యాంగులకు మూడు వేల రూపాయలు పింఛన్లు 6 వేలు పెంచారని, కిడ్నీ రోగులకు 5వేల నుంచి 10 వేల రూపాయలు, పూర్తి వైకల్యం చెందిన వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలు పెంచారన్నారు. 1982లో కాంగ్రెస్ పాలనల్లో పింఛన్లు లేవని 1984లో తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పేదవాళ్లకు 30 రూపాయలు పింఛను ప్రారంభించారని ఆయన వివరించారు. 1989- 94 కాంగ్రెస్ పాలనలో పింఛన్లు లేవని ఆయన గుర్తు చేశారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ

మచిలీపట్నం, (చైతన్యరథం): విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణంతో టిడ్కో గృహాలు, చుట్టుపక్కల విద్యుత్ వినియోగదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మంత్రి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని రుద్రవరం ఏపీ టిడ్కో గృహ సముదాయం వద్ద 7.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/ 11 కేవీ అవుట్ డోర్ విద్యుత్ సబ్‌స్టేషన్ను, చిన్నాపురం సబ్‌స్టేషన్ నుండి కోన సబ్ స్టేషన్ వరకు కోడూరు సబ్‌స్టేషన్ కొరకు 3.75 కోట్లు రూపాయల వ్యయంతో నిర్మించిన 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్స్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్‌స్టేషన్ ద్వారా టిడ్కో రుద్రవరం, రుద్రవరం, శారద నగర్, గుండు పాలెం, ఆర్. గొల్లపాలెం, కృష్ణారావుపేట ప్రదేశాలకు విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. విద్యుత్తు సమస్య లేకుండా ఈ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు బందరు, చల్లపల్లి 2 ఫీడర్ల నుండి కనెక్షన్ఇచ్చారన్నారు. దీంతో రుద్రవరం టిడ్కో గృహాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు మిగిలిన ప్రాంతాల్లోలో వోల్టేజ్ సమస్య తీరిందన్నారు. మచిలీపట్నం నగరంలో వోల్టేజ్ సమస్యను తీర్చడానికి మరో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించామని, అందులో విద్యుత్ శాఖ కార్యాలయం కూడా ఏర్పాటు జరుగుతుందన్నారు. పీఎం సూర్యాఘర్ పథకం కింద షెడ్యూల్డ్ కులాల తెగలు వారికి ఉచితంగా రెండు కేవీ విద్యుత్తు సోలార్ ఫలకాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం 98 వేల రూపాయల రాయితీ కల్పించిందన్నారు. బీసీలకు కూడా రాయితీ కల్పించిందన్నారు మచిలీపట్నం నియోజకవర్గంలో 10 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకునేందుకు ముఖ్యమంత్రి అవకాశం కల్పించారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూర్య ఘర్ ఏర్పాటు చేసుకుంటే ఐదు సంవత్సరాల తర్వాత విద్యుత్ బిల్లు చెల్లించవలసిన అవసరం ఉండదని, ఎవరు ఎంత విద్యుత్తు వాడుకోవాలో అంత వాడుకోవచ్చని, వాడుకోగా మిగిలిన విద్యుత్తు ప్రభుత్వ గ్రిడ్ తీసుకొని అందుకయ్యే మొత్తాన్ని సంబంధిత



వినియోగదారులకు చెల్లిస్తుందన్నారు. ఆక్వా రైతులకు కూడా కేవలం ఒకటిన్నర రూపాయలకే యూనిట్ విద్యుత్తును ప్రభుత్వం అందిస్తోందని తద్వారా వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వం భరిస్తోందన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ బిల్లు దోచేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారని నిజానికి రైతులందరికీ విద్యుత్ మీటర్లు పెట్టడం లేదని కేవలం వాణిజ్యపరంగా పెట్టుకునే కనెక్షన్లకు మాత్రమే తద్వారా వారు ఎంత విద్యుత్తు వాడుకున్నారు తెలుసుకోవచ్చన్నారు డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,400 మంది యువతకు ఉద్యోగాలు ఇస్తున్నామని చాలామంది పేద కుటుంబాల వారు ముఖ్యంగా ఒకే కుటుంబంలో నలుగురు కూడా ఎంపికయ్యారని ఉపాధ్యాయ ఖాళీలు పారదర్శకంగా భర్తీ చేస్తున్నామని అన్నారు. మచిలీపట్నం మండలంలోని చిన్నాపురం కేపీటీ పాలెం వారధి నిర్మాణానికి 50 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలో పనులు చేపట్టనున్నామన్నారు అలాగే బందరు వాసులకు త్వరలో ఇళ్ల స్థలాలు కూడా కేటాయిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు కేటాయించిన ఘనత మంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీడీసీఎల్ ఎస్ఈ సత్యానందం మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గాప్రసాద్ నాని, కార్పొరేటర్లు రాము, సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# గంజాయి బ్యాచ్‌పై గళ్ళా మాధవి ఉక్కుపాదం

## స్థానిక మహిళ ఫిర్యాదుతో గుంటూరు పశ్చిమలో స్వయంగా వెళ్లి ఆకతాయిలకు చెక్ పెట్టిన ఎమ్మెల్యే



గుంటూరు, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలో మహిళల భద్రతను కాపాడడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మరొకసారి తన కర్తవ్య నిబద్ధతను చాటుకున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని రెడ్డి కాలేజీలో గంజాయి సేవిస్తూ మహిళలు, యువతులను వేధిస్తున్న ఆకతాయిలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఉక్కుపాదం మోపారు. ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే గళ్ళా మాధవికి స్థానిక మహిళలు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పందించి, స్వయంగా రెడ్డి కాలేజీ వద్దకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అక్కడే పోలీసు ఉన్నతాధికారులను పిలిపించి పది మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులు, మహిళలు భయాందోళనలలో ఉండకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా నగరంలో గంజాయి వ్యసనం పెరుగుతున్న దృష్ట్యా పెట్రోలింగ్‌ను మరింతగా పెంచాలని, గంజాయి అమ్మకందారులను గుర్తించి కట్టడి చేయాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ చోటు చేసుకోకుండా సమగ్ర పర్యవేక్షణ చేయాలని పోలీసు విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు నాశనం చేయబోయే గంజాయి మాఫియాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదనిహెచ్చరించారు. మహిళలు, యువతులు భయపడకుండా జీవించే వాతావరణాన్ని కల్పించడం ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్

# గోనుగుంట్లకు ఘనస్వాగతం

నకరికల్లు, (చైతన్యరథం): అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావుకి పల్నాడు ప్రజానీకం ఘనంగా పలికారు. నకరికల్లు మండలం చల్లగుండ్ల అడ్డరోడ్డు నుంచి నరసరావుపేట పట్టణంలోని భువనచంద్ర టౌన్ హాల్ వరకు అడుగడుగున అభిమానుల బాణసంచా కాల్పులు, పూలజల్లు, మహిళల హారతులతో అపూర్వమైన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అరవిందబాబు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు మహిళలు యువత అధిక సంఖ్యలో విచ్చేసి ర్యాలీని విజయవంతం చేశారు. అనంతరం భువనచంద్ర టౌన్ హాల్లో నిర్వహించిన సభలో నేతలు ప్రసంగించారు.



# కార్యకర్త కుటుంబానికి అండగా మంత్రి సవిత

## సీఎం సహాయంతోపాటు అదనంగా నగదు అందజేసిన మంత్రి

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మంత్రి సవిత తెలిపారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చిన్న మంతురు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేష్ కుమారుడు సాయి కళ్యాణ్ బీటెక్ చదువుతున్నారు. తీవ్ర అనారోగ్యం బారిన పడి ఆసుపత్రిలో చికిత్స కోసం దాదాపు 20 లక్షలకు పైగా ఖర్చు అయ్యింది. అనంతరం మరో శస్త్ర చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతుండటం సీఎం సహాయ నిధి నుంచి 5,32,000 రూపాయలు చెక్కును మంత్రి సవితమ్మ మంజూరు చేయించారు. అదేవిధంగా మంత్రి సవితమ్మతో పాటు దాతల ద్వారా 2,25,000 వేల రూపాయల నగదును బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురుకూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో మహిళా సాధికారతకు పెద్దపీట

## ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ, పదివేల మందితో భారీ ర్యాలీ

డోన్, (చైతన్యరథం): స్త్రీశక్తి పథకం క్రింద, తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు దాదాపు 10,000(పదివేల) మంది మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమైక్యాంధ్ర కట్ట వద్ద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ శాసనసభ్యుడు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు కావడంతో అవి రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ హిట్ అయ్యాయన్నారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలలో ఐదు పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. అందుకే ఈరోజు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను ఘనంగా జరుపుకుంటున్నాం” అని అన్నారు. ఇప్పటికే ఈ ఐదు పథకాలు అమలు అవుతున్నాయని, ముఖ్యంగా మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలందరికీ ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా స్వేచ్ఛగా ప్రయాణించే వీలు కల్పించడం గొప్ప నిర్ణయం అని పేర్కొన్నారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు, ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ మాట్లాడుతూ మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. ఈ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని ఇవ్వడమే కాకుండా సమాజంలో మరింత గౌరవాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్త్రీ శక్తి విధానాన్ని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం ద్వారా అమలు చేస్తోందన్నారు. దాంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, అలాగే ట్రాన్స్ జెండర్లు కూడా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని పొందుతున్నారన్నారు. మొత్తం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతం ఉన్న ఐదు రకాల బస్సుల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మహిళలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఇందుకోసం ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డు చూపిస్తే సరిపోతుందన్నారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా, వాటిలో 8,458 బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఈ పథకం కోసం ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.162 కోట్ల భారం పడుతుంది. సంవత్సరానికి ఇది సుమారు రూ.1,942 కోట్ల వరకు ఉంటుంది. ఈ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది అని తెలిపారు. ప్రతిరోజూ రాష్ట్ర వ్యాప్తంగా సగటున 25 లక్షల మహిళలు, బాలికలు ఉచిత ప్రయాణ పథకం ద్వారా లబ్ధి పొందుతారన్నారు ఇది మహిళలకు ఆర్థికంగా మేలు చేయడమే కాకుండా, వారి ప్రయాణ అవసరాలను తీరుస్తూ, నిజమైన సాధికారత వైపు తీసుకువెళ్తుందన్నారు. అనంతరం డోన్ మెప్మా అర్బన్ పరిధిలోని 296 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.250.75 కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేశారు. డోన్ రూరల్ పరిధిలోని 1122 స్వయం సహాయక సంఘాలకు రూ.104.34 కోట్ల రూపాయలు విడుదల అయిన మెగా చెక్కును సంబంధిత మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. ఈ నిధులు మహిళా సంఘాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు దోహదం చేసాయన్నారు. చివరిగా ప్రతిజ్ఞ చేసి సభను విజంతంగా ముగించారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.



# పట్టణాభివృద్ధికి పెద్దపీట



## రాయచోటిలో మంత్రి మండిపల్లి వెల్లడి

రాయచోటి, (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రకాల అభివృద్ధి పనులకు వార్డుల్లో సిమెంటు రోడ్లు డ్రైనేజీ 36 పనులకు గాను 3.50 లక్షల రూపాయల నిధులతో పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామని రానున్న రోజులలో రాయచోటి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసి తీరుతామని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మున్సిపాలిటీ లో ఉండే టీడీపీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసిన వారికి టీడీపీలో గుర్తింపు

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెల్లడి

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పట్టణంలోని స్వగృహం వద్ద పట్టణ తెలుగుదేశం నాయకులతో కలసి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డిని నియమించారు. ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తన విజయానికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దొడ్డ దుర్గేశ్ రెడ్డికి మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా నియమించామని వెల్లడించారు. అని భవిష్యత్తులో అతను పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



# సచివాలయంలో సీఎంను కలిసిన పత్తిపాటి

## సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన, జగన్ హయాంలో బనాయించిన కేసులకు చట్టపరంగా చర్యలు తీసుకుందామని హామీ



చిలకలూరిపేట, (చైతన్యరథం): జగన్ ప్రభుత్వంలో టీడీపీ శ్రేణులపై నమోదైన అక్రమ కేసుల పరిష్కారంతో పాటు ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న ఇతరసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు విజ్ఞప్తిచేశారు.గురువారం సాయంత్రం ప్రత్తిపాటి సెక్రటేరియట్‌లో సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు, ప్రజలు, ముఖ్యంగా రైతాంగం సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జగన్ రెడ్డి కక్షసాధింపుల్లో భాగంగా గతంలో నంద్యాలలో జరిగిన చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ, నాడు చిలకలూరిపేట నియోజకవర్గంలో చేపట్టిన ధర్నాలు, ఆందోళనలపై నాటి పాలకులు తనతో సహా, టీడీపీ శ్రేణులపై తప్పుడు కేసులు నమోదుచేశారన్నారు. వాటి విచారణలో భాగంగా ఇప్పటికీ కోర్టుల్లో హాజరవుతున్నట్టు ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు గురువారం కూడా 54 మందివరకు కోర్టుకు హాజరయ్యారని ప్రత్తిపాటి సీఎంకు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల విడుదలతో పాటు, సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని, పొగాకు కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కరించాలని, ఎరువులు.. విత్తనాల సరఫరాలో జాప్యాన్ని నివారించి రైతులకు సకాలంలో అవి అందేలా చూడాలని, ప్రత్తిపాటి సీఎంను కోరారు. కొండవీడుకోటను జాతీయస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా, కేంద్రప్రభుత్వ సహాయసహకారాలు అందేలా చూడాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని వనరులు, భూ లభ్యతను దృష్టిలో పెట్టుకొని, అవసరమైన పారిశ్రామిక ప్రాజెక్టుల కేటాయింపుపై దృష్టిపెట్టాలని కోరారు. చిలకలూరిపేట పట్టణాభివృద్ధితో పాటు, మున్సిపల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి సకాలంలో నిధులు అందేలా చూడాలని మాజీమంత్రి, సీఎంకు విజ్ఞప్తిచేశారు. తప్పుడుకేసుల నమోదుపై అధికారులతో చర్చించి సరైన పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి ప్రత్తిపాటికి హామీ ఇచ్చారు. కక్ష సాధింపుల్లో భాగంగా నమోదైన కేసుల్ని చట్టపరంగానే పరిష్కరించి పార్టీ శ్రేణులకు న్యాయం చేద్దామని సీఎం చెప్పడంపై ప్రత్తిపాటి సంతోషం వ్యక్తంచేశారు. రైతుల సమస్యలు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలిస్తానన్నారు. పట్టణాభివృద్ధి నిధులు, కొండవీడుకోట అభివృద్ధిపై కేంద్రంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతాంగం సమస్యలపై అధికారులతో మాట్లాడతానని, పొగాకు కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారులతో మాట్లాడతానని సీఎం చెప్పినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడుకోట అభివృద్ధిపనులపై కేంద్రంతో మాట్లాడి, వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తానని, పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుపై కూడా కేంద్రమంత్రితో మాట్లాడతానని సీఎం తెలియచేసినట్టు మాజీమంత్రి తెలిపారు. ప్రజా సమస్యలు, నియోజకవర్గ ప్రగతికి సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి సత్వర స్పందనపై ప్రత్తిపాటి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ప్రత్తిపాటి తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ముఖ్యంగా రైతాంగం సమస్యలపై అధికారులతో మాట్లాడతానని, పొగాకు కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారులతో మాట్లాడతానని సీఎం చెప్పినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కొండవీడుకోట అభివృద్ధిపనులపై కేంద్రంతో మాట్లాడి వీలైనంత త్వరగా నిధులు అందేలా చూస్తానని, పట్టణాభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయింపుపై కూడా కేంద్రమంత్రితో మాట్లాడతానని సీఎం తెలియచేసినట్టు మాజీమంత్రి తెలిపారు.



# పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

నెల్లూరు, (చైతన్యరథం): మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రికార్డుస్థాయిలో ఒకేరోజు 100 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేశారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేశామని మంత్రి ఆనం వివరించారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి

రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో అనారోగ్య బాధితులకు ఆసుపత్రి ఖర్చులకు ఎంతో ఖర్చు నిస్సహాయ స్థితిలో ఉండగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు మంజూరయ్యాయి. రాయచోటి నియోజకవర్గం నుండి 62 మంది లబ్ధిదారులకు 60.24 లక్షల రూపాయల చెక్కులను మంత్రి బాధితులకు అందజేశారు. అలాగే ఇద్దరు బాధితులకు రూ. 11.00 లక్షలు చెక్కులు అందించారు.



# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు
## అట్టహాసంగా పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

పుల్లలచెరువు, (చైతన్యరథం): పుల్లలచెరువు మండలం చాపలమడుగు గ్రామంలో పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ గా నియమితులైన పాతకోటి రామిరెడ్డి, డైరెక్టర్లు నారు వెంకట రామిరెడ్డి, పసుపులేటి పెద్ద కొండలు ప్రమాణస్వీకార మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. నూతన కమిటీతో అధికారుల సమక్షంలో ఎరిక్షన్ బాబు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.




# బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### విద్యార్థులకు మంత్రి సవిత పిలుపు



పెనుకొండ, (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పీ రొప్పాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి సవిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందచేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు డైరీలు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ డైరీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సమాజ సేవకోసం తన తండ్రి పేరున ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ స్థాపించామని ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఇక పులివెందుల మునిసిపాలిటీపై దృష్టి

### పులివెందుల టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి వెల్లడి, వైసీపీని వీడిన పలువురికి ఆహ్వానం

పులివెందుల, (చైతన్యరథం): పులివెందుల మున్సిపాలిటీలో టీడీపీ బలోపేతం కోసమే వైసీపీ నుంచి చేరికలు ఆహ్వానిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. ఇప్పటికే పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని గెలుచుకున్నామని ఇక పులివెందుల మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగరేయడమే తదుపరి లక్ష్యమని స్పష్టం చేశారు. పులివెందుల మునిసిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందనా&ంనరు. పులివెందులలో డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేస్తామమన్నారు. వర్షం పడితే శ్రీరామ హాల్ రోడ్డు సముద్రంలాగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నచ్చే పార్టీలో చేరుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో తాము కూడా భాగస్వామ్యం అవుతాం మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతాం అనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు నాయకత్వంలో మేము కూడా పని చేస్తాం వైసీపీలో విలువ లేదని విలువ లేని చోట ఉండటం ఎందుకు అని టీడీపిలో చేరుతున్నామని అని పార్టీలో చేరిన వారు అన్నారు. పార్టీలో చేరిన డాక్టర్ పిజియోథెరపీ వైద్యులు సాయి కిషోర్ కుటుంబ సభ్యులు, వెంకటేశ్వర రెడ్డి(వెంకీ) కుటుంబ సభ్యులు అనుచరులు, మిత్రులు పెద్ద ఎత్తున టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసుపత్రి సిబ్బందిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు

### కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ వెల్లడి

కదిరి, (చైతన్యరథం): కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లపై, నర్సులపై జరిగిన దాడి నేపథ్యంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అక్కడికి వెళ్లారు. డాక్టర్, నర్సులు, సిబ్బందితో మాట్లాడి దాడి జరిగిన విషయం గురించి వారితో అడిగి తెలుసుకొన్నారు. ఎక్కడో ఎవరో తాగేసి రోడ్డు పై కొట్టుకొని ఆసుపత్రికి వచ్చి అక్కడ ఉన్న ఆసుపత్రి సిబ్బంది పై దాడి చేస్తే ఆ సంఘటనని తెలుగుదేశం పార్టీ వారు దాడి చేశారని అంటగట్టడం సరికాదన్నారు. ఆస్పత్రి సిబ్బందిపై దాడి చేసిన వారిని సీసీ కెమెరాలు గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# దివ్యాంగుల పెన్షన్లపై వైసీపీ విషప్రచారం

రొద్దం/పెనుకొండ, (చైతన్యరథం): అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మంటపాలకు ఉచిత విద్యుత్ కూడా అందజేస్తున్నామన్నారు. ప్రజాభీష్టం మేరకు సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

అర్హుల పెన్షన్లు తొలగించడం లేదు...

అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలేదని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, పార్టీని బతికించుకోడానికి ఆ పార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నామని, ఇప్పటికే రేషన్ కార్డులు అందజేశామని మంత్రి సవిత తెలిపారు.

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆగ్రహం

### ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహం

నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో ప్రస్తుతం తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తున్నానని, త్వరలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నియోజక వర్గ కేంద్రం పెనుకొండలో టీడీపీ కార్యాలయం నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### కందుకూర్లపల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారికి భూమి పూజ

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజక వర్గంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రూ.2 కోట్లతో పీహెచ్సీ భవనాన్ని నిర్మించబోతున్నామన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నామని, రెండు తాగునీటి బోర్లు కూడా మంజూరు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్, అదనంగా మరో బీసీ హాస్టల్ ను కూడా నిర్మించచోతున్నట్లు తెలిపారు. త్వరలో కందుకూరు పల్లి నుంచి చిన్నకొడిపల్లి రహదారి నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కూడా త్వరలో చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మంత్రి సవితకు పి.రొప్పాల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ట్రంప్ టారిఫ్‌లకు ప్రతి వ్యూహం

## - 40 దేశాల్లో ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలకు కార్యాచరణ

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు అమల్లోకి వచ్చిన వేళ పరిస్థితిని ఎదుర్కొనేందుకు భారత్ ప్రతి వ్యూహాలు రచిస్తోంది. ఈ అదనపు టారిఫ్‌లు, జరిమానాలతో తక్షణం ప్రభావితమయ్యే రంగాలను రక్షించుకునేందుకు మోదీ సర్కార్ చర్యలు చేపట్టింది. మన జౌళి వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, జెమ్స్, ఆభరణాలు వంటి ఎగుమతులపై 40 దేశాల్లో ప్రత్యేక ప్రమోషన్ ప్రోగ్రామ్‌లు నిర్వహించబోతున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఇంగ్లాండ్, రష్యా, బెల్జియం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, నెదర్లాండ్స్, పోలండ్, కెనడా, మెక్సికో, తదితర దేశాల్లో భారత్ ప్రత్యేక ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించబోతోంది.

ఆయా దేశాల్లో మన ఉత్పత్తులకు మార్కెట్‌ను మరింత విస్తరింపచేసేలా ఈ ప్రోగ్రామ్‌లు ఉండనున్నాయి. మన వస్తువుల నాణ్యత, మన్నిక గురించి ఆయా దేశాలకు చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలు డిజైన్ చేస్తున్నారు. సరికొత్త టెక్స్‌టైల్ ఉత్పత్తులతో ఆయా మార్కెట్లలో మన దేశం ప్రధాన పాత్ర పోషించాలనే లక్ష్యంతో ఈ కార్యాచరణ ప్రతిపాదించారు. ప్రస్తుతం భారత్ 220 దేశాలకు ఎగుమతులు చేస్తోంది. ఇందులో ఈ ప్రతిపాదిత 40 దేశాలు కీలకమైనవి. ఈ దేశాలన్నీ కలిపి ఏటా 590 బిలియన్ డాలర్లకు పైగా విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి.

ఈ నేపథ్యంలో ఆయా దేశాల్లో మార్కెట్ షేర్ పెంచుకుంటే అది మన పరిశ్రమలకు విస్తృత అవకాశాలు కల్పించనుందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ మ్యాపింగ్, డిమాండ్ ఎక్కువగా ఉండే ఉత్పత్తులను గుర్తించడం, సూరత్, పానిపట్, తిరుపూర్, బదోహి వంటి ప్రాంతాల్లో పేరొందిన స్వదేశీ ఉత్పత్తులకు ఈ 40 దేశాల్లో ప్రచారం కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పుడు కేంద్రం సన్నాహాలు చేస్తోంది.



ఈ క్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లు, వాణిజ్య మేళాలు, అమ్మకం-కొనుగోలుదారులతో సమావేశాలు, యునిఫైడ్ బ్రాండ్ ఇండియా విజన్ కింద ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించబోతోంది భారత్. తద్వారా భారత వాణిజ్య రంగాన్ని రక్షించుకోవాలని చూస్తోంది.

# నీలిరంగు కోడిగుడ్డు!

బెంగళూరు: సాధారణంగా కోడిగుడ్లు తెల్లగా ఉంటాయి. ముదురు గోధుమ వర్ణంలో ఉండే కొన్ని రకాల గుడ్లను కూడా మార్కెట్లో చూస్తుంటాం. కానీ, కర్ణాటకలోని ఓ కోడి మాత్రం నీలం రంగు గుడ్డు పెట్టింది. దీంతో స్థానికంగా ఈ వార్త తెగ సంచలన సృష్టించింది.



కర్ణాటకలోని దేవనగిరి జిల్లా నల్లూరు గ్రామానికి చెందిన సయ్యద్ నూర్ కోళ్లను పెంచుతారు. ఆయన వద్ద 10 నాటుకోళ్లు ఉన్నాయి. అందులో ఓ కోడి ఇటీవల ఒక రోజు నీలం రంగులో గుడ్డు పెట్టింది. సాధారణ గుడ్డు కంటే భిన్నంగా ఉండటంతో సయ్యద్ దాన్ని చూసి తొలుత షాక్ అయ్యారు. ఆ తర్వాత దాన్ని భద్రంగా దాచిపెట్టారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వాళ్లు ఆ నీలం రంగు గుడ్డును చూసేందుకు సయ్యద్ ఇంటికి పోటెత్తుతున్నారు. ఆ నోటా, ఈ నోటా ఈ విషయం జంతు సంరక్షణ అధికారులకు చేరింది. దీంతో వారు వచ్చి కోడిని పరిశీలించారు. కొన్నిసార్లు కోళ్ల లేత ఆకుపచ్చ రంగులో గుడ్లను పెడుతుంటాయని, అయితే ఇలా నీలం రంగులో ఉండటం మాత్రం చాలా అరుదు అని వారు తెలిపారు. కోడి క్లోమంలో ఉండే బిలివర్డిన్ అనే వర్ణద్రవ్యం కారణంగా ఈ నీలం రంగు వచ్చి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. కోళ్లలో జన్యుపరమైన సమస్యల వల్ల కొన్నిసార్లు ఇలా వింత రంగుల్లో గుడ్లు పెడుతుంటాయని, అయితే నాణ్యత, పోషక విలువల్లో సాధారణ గుడ్లకు, వీటికి ఏ తేడా ఉండదని జంతు సంరక్షణ అధికారులు వెల్లడించారు.

అయితే, ఇలాంటి గుడ్లు కొత్తేం కాదట. లాటిన్ అమెరికా దేశాల్లో పెరిగే కొన్నిరకాల జాతుల కోళ్లు ఇలా నీలం, ఆకుపచ్చ రంగుల్లో గుడ్లను పెడుతుంటాయని గతంలో వార్తలు వచ్చాయి. వాటిల్లో బిలివర్డిన్ ఎక్కువగా ఉండటమే అందుకు కారణమట.

# మొదటి పుట్టినరోజే.. చివరిరోజుగా మారి!

ముంబై: మహారాష్ట్ర రాజధాని ముంబైలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బిల్డింగ్ కుప్పకూలిన ఘటనలో 17 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అత్యంత విషాదకరంగా.. మొదటి పుట్టిన రోజు వేడుక జరుగుతుండగానే ఓ చిన్నారి కూడా ప్రాణాలు పోగొట్టుకుంది. చిన్నారి కుటుంబం మొత్తం శిథిలాల కింద సజీవ సమాధి అయింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పాల్ఘర్ జిల్లా విరార్‌కు చెందిన ఆరోహి జోయల్, ఓంకార్ జోయల్‌లు ముంబైలోని రాంభాయ్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. ఈ నెల 27వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో ఈ దంపతుల కూతురు ఉత్కర్ష మొదటి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పెద్దఎత్తున జనం వచ్చారు. సరిగ్గా 12 గంటల సమయంలో పాప కేక్ కట్ చేసింది. తర్వాత అందరూ ఫొటోలు దిగుతున్నారు. ఈ సమయంలోనే ఊహించని విషాదం చోటుచేసుకుంది. 13 ఏళ్ల క్రితం కట్టిన ఆ భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. శిథిలాల కింద పడి చిన్నారి కుటుంబంతోపాటు మొత్తం 17 మంది చనిపోయారు. మరికొంతమంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు మొదలుపెట్టారు. శిథిలాల కింద జోయల్ కుటుంబంలోని ఉత్కర్ష, ఆరోహి మృతదేహాలు మాత్రమే లభ్యం అయ్యాయి. ఓంకార్ మృతదేహం భారీ శిథిలాల కిందే ఉండిపోయింది. సంఘటనలో గాయపడ్డ 9 మందిని ఆస్పత్రిలో చేర్పించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురు కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇక, ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బిల్డింగ్ డెవలపర్‌ను అరెస్ట్ చేశారు.

# సవాళ్లను అవకాశంగా మలచుకోవాలి

న్యూఢిల్లీ: మిత్రదేశం అని చెబుతూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించారు. దాంతో భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాల భారం అమలవుతోంది. ఈ నేపథ్యంలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ట్రంప్ టారిఫ్‌లను మనదేశం ఒక మేల్కొలుపుగా చూడాలి. ఇక్కడ మనం గమనించా ల్సిన విషయం ఏంటంటే.. రష్యా, చైనాతో అమెరికా విస్తృతంగా చర్చలు జరుపుతోంది. రష్యా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారు చైనా. కానీ ట్రంప్ మాత్రం టారిఫ్‌లతో భారత్ మీద విరుచుకుపడు తున్నారు. ఈ సుంకాలు రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు కాదని మనకు స్పష్టంగా అర్థమవుతోంది. వేరే లక్ష్యం ఏదో పెట్టుకుని ట్రంప్ ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. ఏదేమైనా దేశ ఐందన భద్రత, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి విషయంలో ఎప్పటికీ రాజీపడకూడదు. గతంలో ఎన్నో సందర్భాల్లో భారత్ ప్రపంచ ఒత్తిడికి లొంగిపోకుండా నిల్చుంది. ఇప్పుడు అలాగే వ్యవహరించాలి. ఇలాంటి సవాళ్లు ఎదురైనప్పుడు పరిస్థితులను సంస్కరణలకు అవకాశంగా మార్చుకోవాలని అమితాబ్ కాంత్ సూచించారు.

# వైష్ణోదేవి యాత్రపై తర్జనభర్జన

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌ను భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా ఇప్పటివరకు 41 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. కత్రాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో 34 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వారిలో 18 మంది మృతదేహాలను వెలికితీసి జమ్మూలోని మెడికల్ కళాశాలకు తరలించారు. వారిని పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన యాత్రికులుగా గుర్తించారు. మరోవైపు ప్రమాదకర మార్గాల్లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు.



భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్ వ్యాప్తంగా పలుచోట్ల వరదలు సంభవించాయి. దక్షిణ కశ్మీర్‌లో జీలం నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. వరద ముప్పు నేపథ్యంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లే మార్గంలో జరిగిన ప్రమాదంపై అక్కడి ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. వాతావరణ హెచ్చరికలు ఉన్నప్పటికీ.. ఆ మార్గంలో యాత్రికులను ఎందుకు అనుమతించారంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వైష్ణోదేవి యాత్రపై తర్జన భర్జన

తాజా పరిస్థితుల నేపథ్యంలో వైష్ణోదేవి యాత్రను కొనసాగించాలా.. వద్దా అనే విషయంలో అక్కడి ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. ఆలోచించి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి అబ్దుల్లా వెల్లడించారు. వాతావరణ పరిస్థితుల గురించి ముందుగానే తెలిసినప్పుడు.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ఘటనపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాతావరణం అనుకూలించడం లేదని తెలిసి కూడా ఆ మార్గంలో యాత్రికులు ఎందుకు వెళ్లారు? అధికారులు ఎందుకు అనుమతించారు? సురక్షిత ప్రాంతాలకు వారిని ఎందుకు తరలించలేదు. ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి ఉంది.

వీటన్నింటిపై చర్చించి యాత్ర కొనసాగించాలా.. వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటామని సీఎం వెల్లడించారు. వైష్ణోదేవి ఆలయానికి వెళ్లేందుకు రెండు మార్గాలున్నాయి. కొండచరియలు విరిగిపడిన తర్వాత మంగళవారం నుంచి హిమ్‌కోటి ట్రెక్ మార్గంలో రాకపోకలను నిషేధించారు. కేవలం తారాకోట్ మార్గంలోనే యాత్రికులను అనుమతించారు. ఆ తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆ మార్గంలోనూ రాకపోకలను నిలిపివేశారు.

### అసెంబ్లీ ఎన్నికల వేళ..

# బీహార్‌లోకి జైషే మహ్మద్ ఉగ్రవాదులు

పాట్నా: మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్లో ఉగ్ర కలకలం రేగింది. రాష్ట్రంలోకి ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులు చొరబడినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో బీహార్ పోలీసు హెడ్ క్వార్టర్స్ గురువారం రాష్ట్రవ్యాప్తంగా హై అలర్ట్ జారీ చేసింది. ఉగ్రవాదుల ఫొటోలు, వివరాలను విడుదల చేసింది. వీరు నేపాల్ మీదుగా బీహార్ చేరుకున్నట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు.



ఉగ్రవాదులను హస్నైన్ అలీ (రావల్పిండి), ఆదిల్ హుస్సేన్ (ఉమర్కోట్), మహ్మద్ ఉస్మాన్ (బహవల్పూర్)గా గుర్తించారు. వీరంతా పాక్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జైషే మహ్మద్ ముఠా సభ్యులని బీహార్ పోలీసులు వెల్లడించారు. ఈ నెల రెండోవారంలో వీరు నేపాల్ రాజధాని కాఠ్మండూ చేరుకుని, గతవారం బీహార్ లోకి చొరబడ్డారని నిఘా వర్గాలు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే వీరి ఫొటోలు, ఇతర వివరాలను సరిహద్దు జిల్లాల పోలీసులకు పంపించారు. ఈ ప్రాంతాల్లో నిఘా పెంచాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కన్పిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఏడాది చివర్లో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఈ పరిణామం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం ఈ రాష్ట్రంలోనే పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీహార్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. నేపాల్‌తో సరిహద్దు ఉన్న జిల్లాలతో పాటు సీమాంచల్ ప్రాంతంలో భద్రతను పెంచారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చెక్ పోస్టుల వద్ద పెట్రోలింగ్‌ను పెంచారు. ఈ ఏడాది మే నెలలోనూ బీహార్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిఘా వర్గాలు గుర్తించాయి. కేవలం 20 రోజుల వ్యవధిలోనే 18 మంది కొత్తవారు రాష్ట్రానికి వచ్చినట్లు తెలియడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. కొందరిని అరెస్టు చేయగా.. నిందితుల్లో ఒకడు ఖలిస్థానీ అనుకూలుడని తెలిసింది. ఈ రాష్ట్రం 729 కిలోమీటర్ల మేర నేపాల్‌తో సరిహద్దు పంచుకుంటోంది. దీంతో అక్రమ చొరబాట్లకు అడ్డాగా మారుతోంది.

### కొండచరియలు విరిగిపడి..

# 50 కిమీ నిలిచిన ట్రాఫిక్

సిమ్లా: ఉత్తరాదిని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని పర్వత ప్రాంతాల్లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రోడ్లు మూసుకుపోయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చండీగఢ్- కులూమనాలి జాతీయ రహదారి పలుచోట్ల బ్లాక్ అయ్యింది. దీంతో వేలాది వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడించారు. సుమారు 50కి.మీ. మేర ట్రాఫిక్ స్తంభించిపోయినట్లు చెప్పారు.



దేశ రాజధాని ఢిల్లీకి ఈ మార్గంలోనే ఎక్కువగా పండ్లు, కూరగాయలు రవాణా అవుతాయి. దాదాపు ఆ ట్రక్కులన్నీ ట్రాఫిక్ లో చిక్కుకున్నాయి. దీంతో ప్రయాణికులను నిలిపివేసి.. నిత్యావసర వస్తువుల రవాణాకు అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సాధారణ ప్రయాణికులు గంటల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో వారంతా ఆందోళనకు దిగారు. అధికారులు కలగజేసుకొని వారికి సర్దిచెప్పి ట్రాఫిక్ ను చక్కదిద్దుతున్నారు.

మండి- కులూ మధ్యనే దాదాపు 12 చోట్ల కొండ చరియలు విరిగిపడినట్లు అధికారులు చెబుతున్నారు. బియాస్ నది ఉధృతంగా ప్రవహించడం వల్ల కులూ-మనాలి మధ్య పలుచోట్ల రహదారి కోతకు గురైనట్లు ఎన్‌హెచ్ఏఐ ఇంజినీర్ అశోక్ చౌహాన్ తెలిపారు. పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. తాజా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విహార యాత్రలు ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

# మళ్లీ.. బాంబుల వర్షం



- కీవ్‌పై అకస్మాత్తుగా విరుచుకుపడిన రష్యా
- 598 డ్రోన్లు, తేలికపాటి క్షిపణులతో భారీ దాడి
- 12మంది మృతి.. 48మందికి గాయాలు
- ఇటీవలి కాలంలో ఇదే అతిపెద్ద దాడి..
- యావత్ ప్రపంచం స్పందించాలి: జెలెన్‌స్కీ

ఉక్రెయిన్, రష్యాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంటే.. రష్యా మాత్రం ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతూనే ఉంది. తాజాగా ఉక్రెయిన్ రాజధాని నగరం కీవ్‌పై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్టు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి. దాడుల్లో 12మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్టు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో ముగ్గురు చిన్నారులూ ఉన్నట్లు తెలుస్తోంది. మూడేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరు దేశాల అధ్యక్షులతో మంతనాలు సాగిస్తున్నారు. శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్టు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించాలి. గతంలో చాలామంది శాంతిమంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు" అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కీవ్‌లోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు చోటుచేసుకున్నాయి. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్టు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్టు ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపుసహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులనూ రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరుదేశాల మధ్య శాంతి కుదిర్చేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష చర్చలకు షెడ్యూల్ ఖరారు కాకపోతే రెండువారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శుక్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.

మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్‌కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్టు పేర్కొంది. క్రాస్‌నోడార్ ప్రాంతంలోని అఫిపిస్క్ చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి కారణంగా మంటలు చెలరేగినట్టు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్‌లోని మరో చమురు శుద్ధి కేంద్రంపైనా ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసినట్టు తెలుస్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు.. చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

## డ్రాగన్‌పై చర్యలేవీ!?




- డొనాల్డ్ ట్రంపునకు స్వదేశం నుంచే వ్యతిరేకత
- ఇండో అమెరికా సంబంధాలకు ట్రంప్ బీటలు

రష్యానుంచి రాయితీపై చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో భారత్‌పై అమెరికా సుంకాల మోత మోగిస్తోంది. దిగుమతి సుంకాలను అమాంతం 50 శాతానికి పెంచేసింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై స్వదేశం నుంచే విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్ తీరును విపక్ష డెమోక్రాట్లు తీవ్రంగా తప్పుబడుతున్నారు. భారత్‌పై అంత పెద్ద మొత్తంలో సుంకాలు విధించడం సమంజసం కాదని డెమోక్రాట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఆక్షేపించింది. చైనా కూడా మాస్కోనుంచి పెద్ద మొత్తంలో ముడిచమురును కొనుగోలు చేస్తోందని, ఆ దేశంపై అమెరికా ఇలాంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ట్రంపును ప్రశ్నించింది. అధ్యక్షుడి నిర్ణయం అమెరికా ప్రజలను కూడా బాధిస్తోందని తెలిపింది. ట్రంప్ తాజా నిర్ణయం గత రెండు దశాబ్దాలుగా బలోపేతమైన ఇండో అమెరికా సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని పేర్కొంది. ఈమేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. "రష్యానుంచి అధిక మొత్తంలో చమురు కొనుగోలు చేస్తోన్న చైనా సహా ఇతర దేశాలపై ఆంక్షలను విధించని ట్రంప్ సర్కారు.. భారత్‌పై మాత్రం సుంకాలను అమాంతం పెంచుకుంటూ వెళ్తోంది. ఇది కేవలం భారత ప్రజలనే కాదు.. అమెరికన్ల మనోభావాలను కూడా దెబ్బతీస్తోంది. అమెరికా-భారత్ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోన్న ప్రతి దేశంపైనా ఆంక్షలు విధిస్తే సరే.. కానీ, ట్రంప్ తీరు అందుకు భిన్నంగా ఉంది. కేవలం భారత్‌పైనే సుంకాలు విధించడం గందరగోళం సృష్టిస్తోంది. రష్యానుంచి అతి పెద్ద చమురు దిగుమతిదారు చైనా. ఇప్పటికీ రాయితీ ధరకు ముడి చమురు కొనుగోలు చేస్తోంది. ఆ దేశంపై ట్రంప్ ఎలాంటి చర్యలు తీసుకున్నారు" అంటూ న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని కూడా ఈ సందర్భంగా ప్యానెల్ ప్రస్తావించింది. అమెరికా విధించిన తాజా సుంకాలు 48.2 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులపై ప్రభావం చూపిస్తాయని భారత్ అంచనా వేస్తోంది. కొత్త సుంకాల వల్ల అమెరికాకు ఎగుమతులు వాణిజ్యపరంగా అంత లాభసాటిగా ఉండబోవని, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, అమెరికా ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు. ప్రస్తుతానికి ఔషధాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు వంటి రంగాలను అదనపు సుంకాలనుంచి అమెరికా మినహాయించింది. ఈ రంగాల్లో భారత్ ఎగుమతి అధికస్థాయిలో ఉండటం కొంత ఉపశమనం కలిగించే విషయమే.

## నాలుగేళ్లకు మించి ఉండొద్దు?

- అమెరికాలో విదేశీ విద్యార్థుల నెత్తిన పిడుగు
- భారతీయ విద్యార్థులపై తీవ్రమైన ప్రభావం

అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న, అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యార్థులపై మరో పిడుగు పడింది. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగు'ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను ఆవిష్కరించింది. అంటే ఇకపై విదేశీ విద్యార్థులు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా వీసా నిబంధనల్లో మార్పులు చేయనుంది. ప్రస్తుతం ఎఫ్-1 వీసాలపై అమెరికాలో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే-1 వీసాలపై వచ్చిన ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటు ఉంది. అంటే, వారు ఎంతకాలం చదవాలనుకుంటే లేదా ఇంటర్న్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలనుకుంటే అంతకాలం అగ్రరాజ్యంలో ఉండొచ్చు. ఎక్స్ఛేంజ్ విజిటర్స్‌గా వచ్చే విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, స్పెషలిస్టు, ట్రైనీలు, ఇంటర్న్, ఫిజీషియన్లకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. అయితే, ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసా సిస్టమ్‌లో మార్పులు తీసుకొచ్చేందుకు ఇప్పుడు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సిద్ధమైంది. ఈ వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరు చేయాలని ప్రతిపాదించింది.

"విదేశీ విద్యార్థులు, ఇతర వీసాదారులు అమెరికాలో నిరవధికంగా నివసించేలా చాలాకాలంగా అమెరికాలోని గత ప్రభుత్వాలు అనుమతి కల్పించాయి. దీనివల్ల భద్రతాపరమైన ఇబ్బందులతో పాటు అమెరికన్లకు ప్రయోజనాలపై దెబ్బ పడింది. దీనికి ముగింపు పలికేలా కొత్త నిబంధనలను ప్రతిపాదించాం. కొన్ని రకాల వీసాదారుల నివాస అనుమతులపై పరిమితి తీసుకొస్తున్నాం. దీనివల్ల ఫెడరల్ ప్రభుత్వంపై భారం తగ్గనుంది" అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ నోటీసుల్లో పేర్కొంది.

ఎఫ్, జే వీసా పొందిన విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు అమెరికాలో చదువుకునేందుకు గరిష్ఠ కాల పరిమితి నాలుగేళ్లుగా నిర్ణయించారు. గ్రాడ్యుయేట్ స్థాయి ఎఫ్-1 విద్యార్థులు కోర్సు మధ్యలో ప్రోగ్రాములు మార్చుకుంటే ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎఫ్-1 విద్యార్థులు చదువు పూర్తి చేసుకున్న తర్వాత మరో వీసా కోసం ప్రయత్నించాలనుకుంటే. ఆ గ్రేస్ పీరియడ్‌ను 60 రోజుల నుంచి 30 రోజులకు కుదించారు. విదేశీ మీడియా సంస్థల ప్రతినిధులు తీసుకునే ఐ-వీసాదారులు 240 రోజుల వరకు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత మరో 240 రోజుల వరకు తమ నివాస అనుమతిని పొడిగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు. దేశ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా చైనీస్ మీడియా ప్రతినిధులు అదనపు ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

అయితే, విదేశీ విద్యార్థులు గడువు తీరిన తర్వాత వీసా పొడిగింపునకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా? లేదా? అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఈ ప్రతిపాదనలను గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేయనున్నారు. ఆ తర్వాత ప్రతిపాదనలపై 30 లేదా 60 రోజుల వరకు ప్రజాభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు.

## భారత్ తగ్గితే.. సుంకాలు తగ్గుతాయ్

**శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో**



రష్యానుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సుంకాల మోత మోగిస్తున్న అమెరికా మరోసారి తన అక్కసు వెళ్లగక్కింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఇండియానే కారణమని శ్వేతసౌధం సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. దీనిని 'మోదీ యుద్ధం'గా అభివర్ణించారు. రాయితీపై భారత్ ముడిచమురు కొనుగోలు చేయడమే మాస్కో దూకుడుకు ఆజ్యం పోసిందని ఆయన విమర్శించారు. భారత్ చర్యల వల్ల అమెరికా పన్ను చెల్లింపుదారులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. రష్యానుంచి చమురు కొనుగోలును భారత్ నిలిపివేస్తే.. అమెరికా విధిస్తున్న సుంకాలను 25 శాతానికి తగ్గించుకోవచ్చని చెప్పారు. భారత్‌పై అమెరికా విధించిన 50శాతం సుంకాలు బుధవారంనుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో బ్లూమ్స్‌బర్గ్ టెలివిజన్‌తో పీటర్ నవారో మాట్లాడారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రస్తావిస్తూ.. ఇరుదేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే, భారత్ కూడా అందుకు సహకరించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఒకవేళ రష్యానుంచి భారత్ చమురు కొనుగోలును నిలిపివేస్తే.. 25 శాతం సుంకాలను పునరుద్ధరిస్తారా? అని ప్రశ్నించగా.. భారత్ ఆ దిశగా చర్యలు తీసుకున్న తర్వాతి రోజునుంచే 25శాతం సుంకాలు అమలు చేస్తామని స్పష్టంచేశారు. భారత్ తీరు ఆశ్చర్యంగా ఉందని, ప్రధాని మోదీలాంటి పరిణతి చెందిన నాయకుడు ఎందుకలా వ్యవహరిస్తున్నారో అర్థంకావడం లేదని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యాకు భారత్ పరోక్షంగా సాయం చేస్తోందని పీటర్ ఆరోపించారు. రాయితీపై పెద్ద మొత్తంలో ఇండియా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ మొత్తాన్ని మాస్కో ఉక్రెయిన్‌ను అణిచివేసేందుకు ఉపయోగిస్తోందని విమర్శించారు. పీటర్ భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం ఇదే తొలిసారి కాదు. రష్యా ముడి చమురును శుద్ధి చేస్తూ న్యూఢిల్లీ రిఫైనరీ భారీ లాభాలను ఆర్జించిందని గతవారం నవారో విమర్శించారు. భారత్ అమెరికాకు విక్రయిస్తున్న వస్తువుల ద్వారా వచ్చిన సొమ్మును రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు వినియోగిస్తోందని.. తద్వారా భారీ లాభాలు ఆర్జిస్తోందని ఆరోపించారు. రష్యా ఆ సొమ్మును ఉక్రెయిన్ వినాశనానికి వాడుతోందని దుయ్యబట్టారు.

## దుబాయ్ యువరాణి సంచలనం

***ఇన్‌స్టాలో విడాకులు.. ర్యాపర్‌తో నిశ్చితార్థం***



దుబాయ్ యువరాణి షేకా మహ్రా మొహమ్మద్ రషీద్ అల్ మక్తూమ్ గతేడాది ఇన్‌స్టా పోస్టులో భర్తకు విడాకులిచ్చి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రముఖ ర్యాపర్ ఫ్రెంచ్ మోంటానాతో షేకా మహ్రాకు నిశ్చితార్థం జరిగిందంటూ ర్యాపర్ అధికార ప్రతినిధి ధ్రువీకరించినట్లు ఓ అంతర్జాతీయ మీడియా కథనంతో మరోసారి సంచలనం సృష్టించారు. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్టు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. విడాకులు ప్రకటించిన కొన్నాళ్లకే షేకా మహ్రా.. మోంటానాతో కలిసి దుబాయ్ వీధుల్లో కనిపించారు. ఈ ఏడాది జూన్‌లో జరిగిన పారిస్ ఫ్యాషన్ వీక్‌లో వీరిద్దరూ కలిసి కన్పించారు. ఆ సమయంలోనే వీరికి ఎంగేజ్‌మెంట్ జరిగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వీరి ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 31 ఏళ్ల షేకా మహ్రా.. దుబాయ్ పాలకుడు, యూఏఈ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె. బ్రిటన్‌లో ఉన్నతవిద్య అభ్యసించిన ఆమె అంతర్జాతీయ వ్యవహారాల్లో పట్టా పొందారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు. దుబాయికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనా బిన్ మొహమ్మద్ అల్ మక్తూమ్‌తో మే 27, 2023న మహ్రాకు వివాహం జరిగింది. అయితే, ఈ బంధం ఎంతోకాలం నిలువలేదు. గతేడాది బిడ్డకు జన్మనిచ్చిన కొంతకాలానికే ఆమె భర్తనుంచి విడిపోయారు. ఆ సమయంలో 'ఐ డివోర్స్ యూ' అంటూ ఇన్‌స్టాలో విడాకులు ప్రకటన చేసి సంచలనంగా మారారు. తర్వాత 'డివోర్స్' పేరుతో పర్ఫ్యూమ్ విక్రయాలు ప్రారంభించారు.

ఇక, మొరాకో-అమెరికన్ అయిన 40 ఏళ్ల ర్యాపర్ ఫ్రెంచ్ మోంటానా.. 'అన్‌ఫర్‌గటబుల్', 'నో స్టైలిస్ట్' వంటి ఆల్బమ్స్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకున్నారు. మోంటానా గతంలో వ్యాపారవేత్త నదీన్‌ను వివాహం చేసుకొని విడిపోయారు. మొదటి భార్యతో ఆయనకు 16 ఏళ్ల కుమారుడు ఉన్నాడు.

# 2030 కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణకు భారత్ సిద్ధం

అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. తాజాగా 2030 కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించేందుకు భారత్ వేయాలనుకుంటున్న బిడ్‌కు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించింది. ఈ మేరకు క్రీడాశాఖ ప్రతిపాదనలకు ఓకే చెప్పింది. ప్రపంచస్థాయి స్టేడియాలు, శిక్షణా సదుపాయలు కలిగిన అహ్మదాబాద్ సరైన వేదిక అని పేర్కొంది. 2030 ఎడిషన్ కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని భారత ఒలింపిక్ అసోషియేషన్ (ఐఓఏ) గత మార్చిలోనే ఇంట్రెస్ట్ ఆఫ్ హోస్టింగ్ అంటూ లెటర్‌ను పంపింది. ఈ పోటీలకు అహ్మదాబాద్ వేదికను కేంద్ర మంత్రిత్వ శాఖ ఖరారు చేసినట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ కోసం బిడ్లను దాఖలు చేసేందుకు ఆగస్టు 31 తుది గడువు. 48 గంటల్లో దానికి సంబంధించిన అన్ని లాంఛనాలను ఐఓఏ పూర్తిచేయనుందని తెలుస్తోంది. గతంలో భారత్ ఆతిథ్యంలో 2010 కామెన్వెల్త్ గేమ్స్ జరిగిన సంగతి తెలిసిందే.

ఈ క్రీడా సంబురాలను భారీగా నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. మరోపక్క ఒలింపిక్స్ 2036 నిర్వహణ కోసం భారత ప్రభుత్వం బిడ్ వేసేందుకు సిద్ధమైంది. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా భారత్ సన్నాహాలు మొదలు పెట్టిందని గతనెల కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఇందుకోసం సుమారు 3,000 మంది క్రీడాకారులకు ఒకొక్కరికి నెలకు రూ.50,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. 2036 విశ్వ క్రీడల్లో టాప్-5లో నిలవడమే లక్ష్యంగా సాగుతున్నట్లు ఆయన చెప్పారు.

**72 దేశాల నుంచి అథ్లెట్లు..**

ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో 72 దేశాల నుంచి అథ్లెట్లు పాల్గొంటారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఈవెంట్ మాత్రమే కాదు, ఒక గ్లోబల్ సెలబ్రేషన్ అని కూడా చెప్పవచ్చు. ఈ ఈవెంట్ వల్ల లోకల్ వ్యాపారాలకు కూడా మేలు జరుగుతుంది. హోటల్స్, రెస్టారెంట్లు, టూరిజం... అన్నీ భారీగా పుంజుకుంటాయి. అంతేకాదు, ఈ ఈవెంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి. స్పోర్ట్స్, సైన్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, బ్రాడ్‌కాస్ట్, మీడియా, IT, కమ్యూనికేషన్స్... ఇలా ఎన్నో రంగాల్లో యువతకు అవకాశాలు దొరుకుతాయి.

**స్పోర్ట్స్‌తో పాటు టూరిజం..**

కామన్‌వెల్త్ 2030 క్రీడలు భారత్‌లో జరగడం వల్ల స్పోర్ట్స్‌తో పాటు టూరిజం కూడా పెరుగుతుంది. అహ్మదాబాద్‌ని సందర్శించే టూరిస్టులు, గుజరాత్ సంస్కృతి, ఆహారం, హాస్పిటాలిటీని ఎంజాయ్ చేస్తారు. ఇది యువ అథ్లెట్లకు కూడా ఓ స్ఫూర్తి అని చెప్పవచ్చు. స్పోర్ట్స్‌ని కెరీర్‌గా ఎంచుకోవాలనే ఆలోచన ఎంతో మందిలో వస్తుంది. ఇది మన దేశంలో స్పోర్ట్స్ కల్చర్‌ని మరింత పెంచుతుంది.

## అభిమానుల కోసం ఆర్సీబీ కేర్స్

అభిమానుల సంక్షేమం కోసం ఆర్సీబీ కేర్స్ పేరిట ప్రత్యేక విభాగాన్ని ప్రారంభిస్తున్నట్లు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రకటించింది. ఐపీఎల్ ప్రారంభమైన 18 ఏళ్ల తర్వాత ఆర్సీబీ తొలిసారి గత ఈ ఏడాది విజేతగా నిలిచింది. అయితే, బెంగుళూరు వేదికగా జరిగిన సంబరాలు విషాదంగా మారాయి. పెద్దఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో కర్ణాటక ప్రభుత్వంతోపాటు ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. ఎఫ్ఐఆర్ నమోదుకావడమే కాకుండా. పలువురు ప్రతినిధులపైనా చర్యలు తీసుకొన్నారు. తొక్కిసలాట ఘటనపై జూన్ 5న పోస్టు పెట్టిన ఆర్సీబీ.. మళ్లీ కీలక నిర్ణయంతో ఇప్పుడు ముందుకొచ్చింది. దాదాపు 80 రోజుల తర్వాత సోషల్ మీడియా వేదికగా మరో పోస్టు చేయడం గమనార్హం. అభిమానుల సంక్షేమం కోసం 'ఆర్సీబీ కేర్స్'ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఇది మేం హృదయపూర్వకంగా రాస్తోన్న లేఖ. దాదాపు మూడు నెలల కిందట ఓ పోస్టు పెట్టాం. ఇప్పుడు మళ్లీ మీ ముందుకువచ్చాం. నిశ్శబ్దంగా ఉన్నామంటే తప్పించుకున్నట్లు కాదు. ఎంతో బాధపడుతున్నాం. ఒకప్పుడు ఈ చిన్నస్వామి స్టేడియంలోనే ఎక్కువగా ఆనందించాం. చాలా జ్ఞాపకాలు, అద్భుతమైన క్షణాలను ఆస్వాదించాం. కానీ, జూన్ 4వ తేదీ అంతా మార్చేసింది. ఆ రోజు మా మనసు ముక్కలైంది. అప్పటినుంచి నిశ్శబ్దమే మా మార్గంగా మారింది. ఎంతో బాధపడ్డాం. ఎన్నో మాటలు విన్నాం. ఎన్నో విషయాలు నేర్చుకున్నాం. ఇప్పుడు ఒక మంచి ప్రతిపాదనతో ముందుకొచ్చాం. మేం నమ్మినదానికి కట్టుబడి ఉన్నాం. అందుకే, ఆర్సీబీ కేర్స్‌ను తీసుకొచ్చాం. మా అభిమానులకు అండగా నిలిచేందుకే ఈ ప్రయత్నం. అందుకోసం సరైన వేదికను సిద్ధం చేశాం. అయితే ఈసారి కేవలం సంబరాలు మాత్రమే కాకుండా ఫ్యాన్స్ గురించి జాగ్రత్తలూ ఇందులో భాగమవుతాయి. కర్ణాటక గొప్పదనాన్ని కొనసాగించేందుకు ఎల్లవేళలా ముందుంటాం. ఎల్లప్పుడు అభిమానుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తామని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పోస్టు చేసింది.

## ఆసియా కప్‌లో ఆ ముగ్గురే గేమ్‌ఛేంజర్లు

ఆసియా కప్‌ను నెగ్గడం ఇప్పుడు బరిలోకి దిగే భారత జట్టుకు పెద్ద కష్టం కాదని భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు. అయితే, 15 మందితో కూడిన టీమ్లో ముగ్గురే గేమ్ ఛేంజర్లు అవుతారని పేర్కొనడం గమనార్హం. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో టీమిండియా సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే ఆసియా కప్‌లో తలపడనుంది. వచ్చే వారంలో యూఏఈకి పయనం కానుంది. ఇప్పుడున్న జట్టులో అభిషేక్ శర్మ, వరుణ్ చక్రవర్తి. జస్ప్రీత్ బుమ్రా ప్రధాన పాత్ర పోషిస్తారని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.జస్ప్రీత్ బుమ్రా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడు ఎప్పుడూ మ్యాచ్ విన్నరే. ఇక కుర్రాడు అభిషేక్ శర్మ ఆటను చూసేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. వరుణ్ చక్రవర్తి మిస్టరీ స్పిన్ ఎలా ఉంటుందో చూడాలని ఉంది. వీరిద్దరూ గేమ్ ఛేంజర్లే. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యంత ప్రభావవంతంగా కనిపించిన వరుణ్ ఈసారి కూడా ఎఫెక్ట్ చూపిస్తాడు. అతడికి టీ20 ఫార్మాట్ ఇంకా కలిసొస్తుంది. అందుకే, ఈ ముగ్గురు భారత విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావిస్తున్నానని సెహ్వాగ్ వెల్లడించాడు. గత టీ20 ప్రపంచ కప్ ను భారత్ నెగ్గడంలో జస్ ప్రీత్ బుమ్రా దే ప్రధాన పాత్ర. అతడు ఆ టోర్నీలో 15 వికెట్లు పడగొట్టాడు. ఇక అభిషేక్ శర్మ దూకుడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పటి వరకు 17 అంతర్జాతీయ టీ20 మ్యాచుల్లో 535 పరుగులు చేశాడు. అతడి స్ట్రయిక్‌రేట్ 193.85 కావడం గమనార్హం. ఓపెనర్‌గా విధ్వంసకర బ్యాటింగ్‌తో పరుగులు రాబట్టడం అతడి ప్రత్యేకత. ఇక వరుణ్ చక్రవర్తి నిలకడగా బౌలింగ్ చేస్తున్నాడు. భారత్ తరపున 18 టీ20ల్లో వరుణ్ 33 వికెట్లు పడగొట్టాడు.



## మెద్వెదేవ్‌కు భారీ జరిమానా




రష్యన్ టెన్నిస్ స్టార్ డేనియల్ మెద్వెదేవ్ ఈ సారి యూఎస్ ఓపెన్‌లో తన కోపం కారణంగా చర్చనీయాంశంగా మారాడు. మొదటి రౌండ్ మ్యాచ్‌లో అంపైర్, ఫోటోగ్రాఫర్‌పై అరిచి, రాకెట్‌ను పగలగొట్టిన అతను, ఆట స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించి, ఏకంగా 42,500 డాలర్ల (సుమారు రూ. 37 లక్షలు) జరిమానాకు గురయ్యాడు. ఈ ఘటన టెన్నిస్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ జరిమానా అతని మ్యాచ్ ఫీజు 1,10,000 డాలర్ల నుంచి మినహాయిస్తారు.

ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఒకప్పుడు నంబర్ వన్‌గా ఉన్న మెద్వెదేవ్, 2021లో యుఎస్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. కానీ, ఈ సారి యుఎస్ ఓపెన్- 2025 అతనికి నిరాశ మిగిలింది. మొదటి రౌండ్‌లోనే బెంజమిన్ బోంజీ చేతిలో ఓటమిపాలయ్యాడు. ఈ మ్యాచ్‌లో కోర్టులో అతని ప్రవర్తనే విమర్శలకు తావిచ్చింది.

మూడో సెట్‌లో బెంజమిన్ బోంజీ 5-4 స్కోరుతో ఆధిక్యంలో ఉన్న సమయంలో, ఒక ఫోటోగ్రాఫర్ ఆటకు ఆటంకం కలిగించాడు. దీంతో ఆరు నిమిషాలు ఆటను నిలిపివేశారు. ఇది మెద్వెదేవ్‌కు అసహనం కలిగించింది. ఆట తిరిగి మొదలైన తరువాత చైర్ అంపైర్ గ్రెగ్ అలెన్స్‌వర్త్.. బోంజీకి సర్వ్ చేసే అవకాశం ఇవ్వడంతో మెద్వెదేవ్ కోపగించుకుని అంపైర్‌పై అరవడం ప్రారంభించాడు. ఇది సరైన నిర్ణయం కాదని తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఆ సమయంలో ప్రేక్షకులు అతడిని హేళన చేస్తూ అరిచారు. మెద్వెదేవ్ కూడా బిగ్గరగా అరుస్తూ అసభ్యకర సైగలు చేశాడు.

**రాకెట్ ధ్వంసం**

మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, మెద్వెదేవ్ తన కోపాన్ని రాకెట్‌పై చూపించాడు. కోర్టులోనే రాకెట్‌ను బలంగా గట్టిగా కొట్టి, దానిని పూర్తిగా ధ్వంసం చేశాడు. ఈ ఘటన కోర్టులో ఉన్న అభిమానులను, అధికారులను షాక్‌కు గురిచేసింది. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. టోర్నమెంట్ రిఫరీ జాక్ గార్నర్ ఈ ప్రవర్తనను ఆట స్ఫూర్తికి విరుద్ధంగా పరిగణించారు. అంపైర్‌తో అనుచితంగా ప్రవర్తించినందుకు 30,000 డాలర్లు, రాకెట్‌ను పగలగొట్టినందుకు 12,500 డాలర్లు జరిమానా విధించారు. ఈ జరిమానా మొత్తం అతని మ్యాచ్ ఫీజు నుంచి మినహాయిస్తారన్నారు.

## ఒక బంతికి 22 పరుగులు

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాడు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ రొమారియో షెపర్డ్ ఒక బంతికి 22 పరుగులు చేశాడు. ప్రస్తుతం జరుగుతున్న కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమెజాన్ వారియర్స్ జట్టు తరఫున ఆడుతూ షెపర్డ్ అద్భుత ఆటతీరుతో అదరగొడుతున్నాడు. సెయింట్ లూసియాతో జరిగిన తాజా మ్యాచ్‌లో ఒక బంతికి 22 పరుగులు రాబట్టి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సెయింట్ లూసియా బౌలర్ థామస్ వేసిన 15వ ఓవర్ మూడో బంతిని నోబాల్‌గా అంపైర్ ప్రకటించాడు. ఆ బంతికి రొమారియో పరుగులేమీ చేయలేదు. ఆ తరువాత ఫ్రీ హిట్ బాల్ వైడ్‌గా వెళ్లింది. తరువాతి బంతిని రొమారియా సిక్సర్‌గా మలిచాడు. అయితే అది కూడా నో బాల్ అని తేలింది. తరువాతి బంతి కూడా నో బాల్ అని తేలింది. ఆ బంతిని కూడా రొమారియా సిక్సర్‌గా మలిచాడు. తరువాతి బంతిని లీగల్ డెలివరీగా వేసినా దానిని కూడా రొమారియా సిక్సర్ బాదాడు. దీంతో 15వ ఓవర్ మూడో బంతికి రొమారియా మూడు సిక్స్‌లు కొట్టి, మూడు నో బాల్స్, ఒక వైడ్ కలిపి మొత్తం 22 పరుగులు రాబట్టాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రొమారియా 34 బంతుల్లో 73 పరుగులు చేశాడు. అందులో మొత్తం 7 సిక్స్‌లు ఉన్నాయి. గత ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున ఆడిన రొమారియా చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 14 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేశాడు. జైస్వాల్ (13 బంతులు) తర్వాత ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు.



# వాయిదాల జాబితాలో అఖండ



'అఖండ 2' వాయిదా సినిమాల జాబితాలో చేరింది. ప్రకటించిన తేదీకి సినిమా విడుదల చేసే పరిస్థితి లేదని నిర్మాణ సంస్థ '14 రీల్స్ ప్లస్' పేర్కొంది. భారీ తరహాలో రూపొందిస్తున్న సినిమా రీ రికార్డింగ్, వీఎఫ్ఎక్స్ సహా పోస్ట్ ప్రొడక్షన్స్ కార్యక్రమాలకు మరింత సమయం పడుతుందని, అందుకే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. త్వరలోనే కొత్త విడుదల తేదీ వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఘన విజయం అందుకున్న 'అఖండ'కు సీక్వెల్‌గా రూపొందుతోంది.

### 'ఓజీ' సోలో రిలీజ్..!

పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'ఓజీ' సెప్టెంబరు 25న విడుదల కానుందన్న సంగతి తెలిసిందే. దీంతో దసరా పండగకు బాక్సాఫీసు వద్ద ఆసక్తికర పోటీ నెలకొంటుందని సినీప్రియులు అనుకున్నారు. మరోవైపు, ఈ రెండూ వాయిదా పడే అవకాశాలున్నాయంటూ కొన్ని రోజుల క్రితం ప్రచారం జరిగింది. 'ఓజీ' టీమ్ ఇప్పటికే వాటిని ఖండించింది. 'అఖండ 2' విషయంలో తాజాగా స్పష్టత వచ్చింది. దసరా సెలవులను దృష్టిలో పెట్టుకుని రెండు చిత్ర బృందాలు ఆ తేదీని ప్రకటించడం గమనార్హం. దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న 'ఓజీ'లో పవన్ గ్యాంగ్‌స్టర్‌గా నటించడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.. 'అఖండ'కు కొనసాగింపు కావడం, ఈసారి హీరో పాత్ర అంతకుమించి ఉండటంతో 'ఆఖండ 2'పైనా అదేస్థాయిలో అంచనాలు ఉన్నాయి.

# అందుకే.. దూరమయ్యా



'ఆనంద్ చిత్రంతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు కమలినీ ముఖర్జీ. 'గోదావరి', 'గమ్యం' తదితర సినిమాలతోనూ ఆకట్టుకున్నారు. తర్వాత నటించిన చిత్రాల ఫలితం ఎలా ఉన్నా యాక్టింగ్‌పరంగా మంచి మార్కులే కొట్టేశారు. ఆమె టాలీవుడ్‌కు దూరమై దశాబ్దం దాటింది. దానికి గల కారణాన్ని తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఓ సినిమాలో పోషించిన పాత్ర తాను ఊహించినంత స్థాయిలో తెరకెక్కలేదని, ఆ క్యారెక్టర్స్‌పై అసంతృప్తి కలిగిందన్నారు. ఆ విషయంలో ఫీలయ్యానని, అందుకే తెలుగు సినిమాల్లో నటించలేదని చెప్పారు.

తాను కలిసి నటించిన హీరోల గురించి మాట్లాడుతూ.. "నాగార్జున ఇప్పటికీ హ్యాండ్సమ్. సహ నటులతో ఆయన సరదాగా ఉంటారు. శర్వానంద్ సహజంగా నటిస్తారు. అంకితభావంతో పని చేస్తారు. స్టార్ అని నిరూపించుకోవాల్సిన అవసరం ఆయనకు లేదు" అని కమలినీ పేర్కొన్నారు. 2014లో వచ్చిన 'గోవిందుడు అందరివాడేలే' తర్వాత కమలినీ తమిళంలో 'ఇరైవి', మలయాళంలో 'పులిమురుగన్'లో సందడి చేశారు.

# ఆశలన్నీ పరమ్ సుందరిపైనే..

అందాల భామ జాన్వీకపూర్ టాలీవుడ్‌లో జూనియర్ ఎన్టీఆర్ సరసన 'దేవర' చిత్రంతో అడుగు పెట్టింది. తెలుగులో తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ బ్యూటీ. ఇక ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సరసన 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. అయితే, ఈ బ్యూటీ ఇప్పుడు తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకునేందుకు సిద్ధమైంది. జాన్వీకపూర్ బాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది. అయితే, అమ్మడికి ఇటీవల కాలంలో సాలిడ్ హిట్ మాత్రం పడలేదు. ఆమె నటించిన సినిమాలు అనుకున్న స్థాయిలో తనకు గుర్తింపును తీసుకురాలేదు. దీంతో ఈసారి ఎలాగైనా సాలిడ్ హిట్ అందుకోవాలని 'పరమ్ సుందరి' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్న సినిమాను తుషార్ జలోటా డైరెక్ట్ చేశారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ అయింది. మరి ఈ సినిమాతో బాలీవుడ్‌లో జాన్వీ ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హిట్ దక్కుతుందా లేదా అనేది వేచి చూడాలి. ఇక 'పరమ్ సుందరి' చిత్రం ఆగస్టు 29న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది.



# మరో ఓటీటీకి నితిన్ సినిమా

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా నటించిన ఇటీవలి చిత్రాల్లో రాబిన్‌హుడ్ అలాగే తమ్ముడు చిత్రాలు ఈ ఏడాదిలో రిలీజ్ అయ్యాయి. అయితే ఈ రెండు సినిమాలూ ఊహించని విధంగా నిరాశే మిగిల్చాయి. ఈ రెండు సినిమాల్లో రాబిన్‌హుడ్ జీ5లో స్ట్రీమింగ్‌కి రాగా, తమ్ముడు నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతుంది. మరి వీటిలో ఓ సినిమా మరో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చింది. ఇక ఆ సినిమానే దర్శకుడు వెంకీ కుడుములతో చేసిన కామెడీ ఎంటర్టైనర్ చిత్రం 'రాబిన్ హుడ్'. ఇన్ని రోజులు జీ5లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా ఇటీవల మరో ఓటిటి యాప్ అమెజాన్ ప్రైమ్ వీడియోలోనూ అందుబాటులోకి వచ్చింది. కాకపోతే ప్రైమ్‌వీడియోలో ఈ సినిమా హిందీ వెర్షన్‌లో స్ట్రీమ్ అవుతుంది. నితిన్ హిందీ డబ్బింగ్ సినిమాలకి మంచి ఆదరణ ఉంది. అలా రాబిన్ హుడ్ ప్రస్తుతం ప్రైమ్ వీడియోలో ఆల్రెడీ ఇండియా వైడ్ టాప్4లో ట్రెండ్ అవుతుంది.

# దర్శకుడే హీరో అయితే...

ఈ ఏడాది 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో సూపర్ హిట్ సొంతం చేసుకొని సెన్సేషన్ క్రియేట్ చేశారు దర్శకుడు అభిషన్ జీవింత్. ఇప్పుడాయన మెగాఫోన్ పక్కన పెట్టి హీరోగా అలరించేందుకు సిద్ధమయ్యారు. అభిషన్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నట్టు చాలా రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. సౌందర్య రజనీకాంత్ నిర్మాణ సంస్థ జియాన్ పిక్చర్స్, ఎంఆర్పీ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించనున్న ప్రాజెక్ట్ అభిషన్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. మదన్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. ఇందులో అభిషన్ సరసన మలయాళ నటి అనశ్వర రాజన్ కనిపించనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నట్టు తెలిపింది. అభిషన్ ఈ ఏడాది 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. కేవలం రూ.7 కోట్లతో చిన్న సినిమాగా విడుదలై ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద రూ.90 కోట్లు వసూలు చేసి నిర్మాతకు 1200 శాతం లాభాలను తెచ్చింది. దీంతో ఈ దర్శకుడు తర్వాత ఏ సినిమా తీస్తారా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. ఈ నేపథ్యంలో తనే హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నట్టు అధికారికంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు.




# సందీప్ సినిమాకు చిరు స్పిరిట్?

ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే 'ది రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాల షూటింగ్ చివరి దశకు చేరాయి. ఇక ఈ రెండు చిత్రాల్లో ప్రభాస్ రెండు వైవిధ్యమైన పాత్రల్లో కనిపించబోతున్నాడు. ఆ తర్వాత ప్రభాస్ తన నెక్ట్స్ చిత్రాన్ని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా చేయబోతున్నాడు. 'స్పిరిట్' టైటిల్‌తో రాబోయే ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తాడట. అయితే, సినిమాకు సంబంధించి సినీ సర్కిల్స్‌లో క్రేజీ వార్త చక్కర్లు కొడుతోంది. సినిమా కోసం దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ చాలా పెద్ద ప్లాన్ వేశాడని.. అందులో భాగంగా సినిమాలో కీలక పాత్రలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తారనే క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సందీప్‌రెడ్డి వంగా చిత్రాల్లో కేమియో పాత్రలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. అలాంటిది ఆయన తన అభిమాన నటుడు మెగాస్టార్ చిరంజీవి కోసం ఎలాంటి పవర్‌ఫుల్ పాత్రను రాసుకుని ఉంటాడా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే, చిరంజీవి ఇప్పటికే వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. మరి ఆయన కోసం నిజంగా సందీప్‌రెడ్డి వంగా స్పిరిట్ చిత్రంలో కేమియో పాత్రను రాసుకున్నాడా.. అసలు ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉంది..? అనేది తెలియాల్సి ఉంది.



# నిఖిల్ ఖాతాలో సూపర్ హీరో స్టోరీ?

పాన్ వరల్డ్ సినిమా దగ్గర మంచి పాపులారిటీ ఉన్న జానర్‌లలో సూపర్ హీరో జానర్ ఒకటి. అయితే ఇండియన్ సినిమా దగ్గర ఈ జానర్‌లో తక్కువ సినిమాలే కనిపిస్తాయి. కాని, తెలుగు సినిమా దగ్గర ఇవి ఇప్పుడిప్పుడే మొదలవుతు న్నాయి. ఇలా లేటెస్ట్‌గా వచ్చిన చిత్రం హనుమాన్, ఈ సినిమా తర్వాత మళ్లీ అదే హీరో తేజ సజ్జనుంచి వస్తున్న సూపర్ హీరో తరహా సినిమానే 'మిరాయ్'. అయితే ఇప్పుడు టాలెంటెడ్ హీరో నిఖిల్ వంతు కూడా వచ్చినట్టు కనిపిస్తుంది. ఈమధ్య కాలంలో టాలీవుడ్‌లో పలు సాలిడ్ కంటెంట్ థ్రిల్లర్స్ బాగా ఊపందుకు న్నాయి. కానీ వీటిని ఎపుడు నుంచో స్టార్ట్ చేసిన యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ, ఇప్పుడు అనౌన్స్ చేసిన లేటెస్ట్ ప్రాజెక్ట్ పోస్టర్ చూస్తుంటే ఇదీ సూపర్ హీరో సినిమాలానే అనిపిస్తుంది. కుబేర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి నిఖిల్ తో ఓ భారీ సినిమాని ఇప్పుడు అనౌన్స్ చేశారు. మరి ఈ ప్రాజెక్ట్‌పై మరిన్ని డీటెయిల్స్ బయటకి రావాల్సి ఉంది.